




# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :78 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | మంగళవారం 28 జూలై 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


## పాలమూరు జిల్లాల్లో మాల్దీవుల తరహాలో సోమశిల

### టూరిజం ప్రమోషన్ ప్రోగ్రామ్....

**మహబూబ్ నగర్ జూలై 27:**అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13.75 కోట్లతో భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నారు. సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దడంతో పాటు, దోమలపెంటలో క్రూయిజ్ విహారం, ఫర్హాబాద్‌లో సాహస క్రీడలు, చెంచు గిరిజనులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ ప్రాజెక్టును దశలవారీగా అమలు చేయనున్నారు.లాహిరి.. లాహిరి.. లాహిరిలో... అంటూ అందాల నల్లమల అడవుల మధ్యలోని కృష్ణా బ్యాక్‌వాటర్‌లో బోటింగ్,




సాహస క్రీడలు, ట్రెక్కింగ్ - మిగతా3లో

## శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

### పోలీసుల భద్రత కూడా ముఖ్యమే

### దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

**న్యూ డిల్లి జులై 27:**శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగం చేయడాన్ని సమర్థించలేమని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వెల్లడించింది. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల వ్యవస్థలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.'శాంతియుత నిరసన హక్కు రాజ్యాంగంలో



పొందుపరచబడింది. అది సంపూర్ణంగా హామీ ఇవ్వబడిన హక్కు. దాన్ని ఎవరూ - మిగతా3లో



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను.. పదవి నుంచి తొలగించండి: హైకోర్టు

హైదరాబాద్, జులై 27: లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) కీలక ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది.

## 150 ఏళ్లలో ఎన్నడూ లేని కరవు నెలకొంది..

### : తుమ్మల నాగేశ్వరరావు

### పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయన్న తుమ్మల

### దీని కారణంగా రుతుపవనాల జాడ లేకుండా పోయిందని వెల్లడి

### వచ్చే నెలలో కురిసే వర్షాలు మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయన్న మంత్రి

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని



అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల పనితీరును పరిశీలించేందుకు 6 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని, ఇవి వారం రోజుల పాటు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

## కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారు



కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జులై 27:** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ **(NTPC)** కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడడం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## విద్యారంగాన్ని ధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**తక్షణమే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి:**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**
**సీఎం రేవంత్ రెడ్డిది 'డైవర్షన్ పాలిటిక్స్'..**
**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై జెన్-జీ ప్రశ్నిస్తుందనే భయంతోనే 21 ఏళ్ల వయస్సు అంశంపై సీఎం 'డైవర్షన్ పాలిటిక్స్'.**
**ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి.**
**యువతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవిని, రాష్ట్ర విద్యాశాఖను యువకులకు అప్పగించాలి.**
**మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.**
**జేఎన్‌టీయూ పరిశోధనాత్మక గ్రంథం 'శ్రీమన్ భగవద్గీత' పుస్తకం ఆవిష్కరణ.**

**హైద్రాబాద్ జులై 27;**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీల నుంచి ప్రజల మరియు జెన్-జీ (+వఅ్గ) యువత దృష్టిని మళ్లించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 25 నుండి 21 ఏళ్లకు తగ్గించాలనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు శాసనసభ్యుడికి అనుభవం అవసరమనే దూరదృష్టితోనే 25 ఏళ్ల వయస్సును నిర్ణయించారని, ఇప్పుడు సీఎం చేస్తున్నది కేవలం మభ్యపెట్టే రాజకీయం (డైవర్షన్ పాలిటిక్స్) మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ రోజు బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతకు అవకాశాలు ఇవ్వాలనే చిత్తశుద్ధి



ఉంటే, ముందుగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి నుండి మల్లికార్జున్ ఖర్గేని తప్పించి, ఆ బాధ్యతలను ఏదేని యువ నాయకుడికి అప్పగించాలని సవాల్ విసిరారు. తమ బీజేపీ ఇప్పటికే శ్రీ నితిన్ నబిన్ గారిని జాతీయ అధ్యక్షుడిగా నియమించి యువతకు తగిన ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు.

## మత మార్పిడితో ఎస్సీ హోదా వుండదు

**ఢిల్లీ :**మతమార్పిడితో ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. హిందు, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా ఇతర మతాల్లోకి మారితే ఎస్సీ హోదా ఉండదని వ్యాఖ్యానించింది. మార్చి-2026 నాటి తీర్పుపై రివ్యూ పిటిషన్ను తిరస్కరించింది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి



ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్, జూలై 27:**ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని




ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు - మిగతా3లో

## నీట్ లీకేజీపై విద్యార్థుల పోరాటమే విజయం

కవిత



**హైదరాబాద్:**నీట్ లీకేజీపై 36 రోజుల పాటు విద్యార్థులు చేసిన పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. విద్యార్థుల విజయాన్ని సీఎం రేవంత్ తన ఖాతాలో వేసుకోవడం సరికాదని ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్రమంత్రి రాజీనామాతో పాటు విద్యార్థుల డిమాండ్లకు కేంద్రం అంగీకరించడం వారి ఉద్యమ విజయమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను యువత ప్రశ్నిస్తారనే భయంతోనే సీఎం డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

# సంపాదకీయం

## రాజకీయంగా ప్రభావం చూపే స్థాయికి సీజేపీ..

భారత రాజకీయ చరిత్రలో ఎన్నో చిత్ర విచిత్రమైన ఉద్యమాలు వచ్చాయి గానీ, కాక్రోచ్ జనతా పార్టీ సృష్టించిన రాజకీయ సంచలనం బహుశా మునుపెన్నడూ లేదనడంలో సందేహం లేదు. ధర్మేంద్రప్రధాన్‌ను రాజీనామా చేయించడంలో కీలక పాత్ర పోషించారు. చివరికి కేంద్ర ప్రభుత్వాన్ని మోకాళ్లపైకి తెచ్చింది. మోదీ ప్రభుత్వం ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియా మీమ్‌గా పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి తలొగ్గి కేంద్రం ఒక కేబినెట్ మంత్రిని పదవి నుంచి తప్పించడం అంటే, సీజేపీ డిమాండ్లకు మాత్రమే కాదు.. దాని రాజకీయ ఉనికికి కూడా కేంద్రం స్వయంగా చట్టబద్ధత కల్పించినట్లయింది.కేవలం విద్యార్థి పోరాటాలు, మీమ్‌లు, సోషల్ మీడియా క్యాంపెయిన్లకే పరిమితమైన సీజేపీ, ఇప్పుడు అధికారికంగా రాజకీయ పార్టీ గా అవతరిస్తే భారత రాజకీయాలు ఏ విధంగా మారతాయనేది ప్రస్తుతం ఢిల్లీ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికరమైన టాపిక్. గతంలో అన్నా హజారే ఇండియా అగైన్స్ట్ కరప్షన్ ఉద్యమం నుంచి ఉద్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాగైతే ఒక రాత్రిలో సాంప్రదాయ రాజకీయాలను కుదిపేసిందో, ఇప్పుడు సీజేపీ కూడా సరిగ్గా అదే తరహా యాంటీ-ఎస్టాబ్లిష్‌మెంట్ ఎనర్జీతో ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ ఆశలు లేవని చెబుతున్నారు కానీ.. రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పడం కష్టం. యువత, ముఖ్యంగా జెన్-జీ , మిలీనియల్స్ అండగా ఉన్న ఈ పార్టీ పొలిటికల్ ఎంట్రీ.. ఇప్పటికే తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ప్రతిపక్షాలకు సింహస్వప్నంగా మారనుంది.వాస్తవానికి, సీజేపీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే భయపడాల్సింది అధికార బీజేపీ కంటే కూడా కాంగ్రెస్ , ఆమ్ ఆద్మీ పార్టీలే. ఎందుకంటే, కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, యువత సమస్యలైన నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, విద్యావ్యవస్థలోని లోపాలపై పోరాడే విపక్ష స్పేస్ ని ఇన్నాళ్లూ కాంగ్రెస్, ఆప్‌లు ఆక్రమించే ప్రయత్నం చేశాయి. అయితే, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ కానీ, వరుస వివాదాల్లో చిక్కుకున్న ఆప్ కానీ సాధించలేని భారీ రాజకీయ విజయాన్ని సీజేపీ సాధించి చూపించింది. దీనివల్ల ప్రతిపక్షాల వైపు ఉండాల్సిన యువతరం డిజిటల్ అటెన్షన్, అర్బన్ ఓటు బ్యాంకు మొత్తం సీజేపీ వైపే మొగ్గు చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ విషయానికొస్తే, నగరాల్లోని విద్యాధికులు, యువత ఓట్లను రాబట్టడానికి ఆ పార్టీ ఎంతో కాలంగా పడుతున్న కష్టాలు సీజేపీ ఎంట్రీతో బూడిదలో పోసిన పన్నీరు కానున్నాయి. విద్యార్థుల కోసం తాము క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేకపోయామనే భావన ఓటర్లలో బలపడటం కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ. మరోవైపు, తమను తాము విద్యార్థుల, మధ్యతరగతి ప్రతినిధులుగా ప్రొజెక్ట్ చేసుకునే ఆమ్ ఆద్మీ పార్టీ ఉనికికే సీజేపీ పెను సవాలుగా పరిణమించనుంది. ఆప్ పాతబడిపోయిన ఫార్ములా స్థానంలో, సరికొత్త డిజిటల్ టెక్నాలజీ, సోషల్ మీడియా స్ట్రాటజీలతో దూసుకొస్తున్న సీజేపీ, ఢిల్లీ , ఇతర మెట్రో నగరాల్లో ఆప్ ఓట్ బ్యాంక్‌ను ఎసరు పెట్టడం ఖాయం.ఈ సరికొత్త పరిణామం ప్రధాని నరేంద్ర మోదీ మాస్టర్ స్ట్రోక్‌లో భాగమనే విశ్లేషణలు కూడా లేకపోలేదు. .అభిజిత్ దీప్కే ప్రారంభించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జూన్ 6న తన తొలి నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల్లో అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై నిరసనకారులు ఆందోళన లేవనెత్తారు. ఆ ఆందోళన ఒక పెద్ద ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు.తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో, జూన్ 20న కాక్రోచ్ జనతా పార్టీ సభ్యులు దిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరసనను ప్రారంభించారు.పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురావడం తదితర డిమాండ్లను కేంద్రం ముందుంచారు.అయితే, 'పార్లమెంట్ మార్చ్'కు సీజేపీ ఎలాంటి అనుమతి కోరలేదని, పోలీసులు అనుమతి ఇవ్వలేదని జులై 19న దిల్లీ పోలీసులు ప్రకటించారు.జులై 20న, వేలాది మంది నిరసనకారులు జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లడానికి ప్రయత్నించారు.ఆ సమయంలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బారికేడ్లు, లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఆ ఘటనలో కొందరు యువకులు, పోలీసులు గాయపడ్డారు. దీంతో, పోలీసుల తీరుపై పలు ప్రశ్నలు తలెత్తాయికొన్ని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేశాయి.ఆ తర్వాత జులై 21 నుంచి 23 మధ్య, జంతర్ మంతర్ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు, పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు.పోలీసుల చర్యలపై దిల్లీ హైకోర్టు వివరణ కోరింది. ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిరసన స్థలానికి సమీపంలోని ఒక తటస్థ ప్రదేశంలో సీజేపీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు.జులై 24న, సోనమ్ వాంగ్‌చుక్ ప్రభుత్వ హామీల నేపథ్యంలో జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో తన నిరాహార దీక్షను విరమించారు.అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీజేపీ ప్రకటించింది.డిమాండ్లపై సమాధానం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒకరోజు వరకు సమయం కోరిందని జులై 24న జరిగిన చర్చల ముగింపులో సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు.జవాబుదారీతనం, పరీక్షా విధానంలో సంస్కరణల డిమాండ్లను స్పష్టంగా చెబుతూనే, ఈ పరిణామాన్ని సీజేపీ ఒక భారీ విజయంగా అభివర్ణించింది"ఇది ప్రజాస్వామ్య విజయం, ఇది శాంతి, ఓర్పు, పట్టుదలకు లభించిన విజయం" అని సోనమ్ వాంగ్‌చుక్ వ్యాఖ్యానించారు."ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు, కానీ నీట్ పరీక్ష అక్రమాల కారణంగా ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి అనే రెండు డిమాండ్లు ఇంకా మిగిలే ఉన్నాయి" అని అభిజిత్ దీప్కే తెలిపారు.విద్యాశాఖ మంత్రి రాజీనామాను ఆమోదించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మేము ప్రజాస్వామ్యబద్ధంగా స్పందించాం అనే ఇమేజ్‌ను తెచ్చుకోవడమే కాకుండా, విపక్ష ఓట్లను చీల్చే మరొక కొత్త శక్తిని పరోక్షంగా ప్రోత్సహించినట్లయింది. ప్రతిపక్షాల ఐక్యత నీరుగారిపోతున్న తరుణంలో, ఒక స్వతంత్ర యువజన పార్టీ రూపంలో మూడో శక్తి రావడం వల్ల విపక్ష ఓటు బ్యాంకు ఘోరంగా చీలిపోయి, చివరికి అది అధికార పార్టీకే రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందనే భావన ఉంది. కాక్రోచ్ జనతా పార్టీ రాజకీయ పార్టీగా మారుతుందో లేదే ఎవరికీ తెలియదు. కానీ సాంప్రదాయ రాజకీయ సమీకరణాలు, పాతకాలపు ప్రచార శైలి చెల్లవని, ప్రజల్లోంచి వచ్చిన ఆవేశం సరికొత్త రాజకీయ శక్తులకు జన్మనిస్తుందని ఇది నిరూపించింది. రాబోయే ఎన్నికల్లో సీజేపీ నిజంగానే పార్టీ గుర్తుతో బరిలోకి దిగితే, అది కేవలం విద్యావ్యవస్థలోనే కాదు, దేశ రాజకీయాల్లో కూడా ఒక పెద్ద పక్షాళనకు కారణమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు

### సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న

## త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

**రంగారెడ్డి:**త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు.భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు.సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

**విజయవాడ,, జూలై 27:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ



సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా ఆందోళన కలిగించే విషయమే.

## రాజకీయాలకు సిద్ధప్ప గుడ్ బై

**బెంగళూరు, జూలై 27:**కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. నేటి రాజకీయం తీవ్రంగా కలుషితమైందని, అవినీతిమయంగా మారిన ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నిజాయితీతో కూడిన రాజకీయానికి స్థానం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండ్య జిల్లా కేఆర్ పేట్‌లో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు.వయస్సు పైబడటం, ఆరోగ్యం క్షీణించడం కూడా తన నిర్ణయానికి ప్రధాన కారణాలని సిద్ధరామయ్య వివరించారు. ప్రస్తుతం తనకు 79 ఏళ్లు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వ పదవీ కాలం ముగిసేసరికి తనకు 81-82 ఏళ్లు వస్తాయని పేర్కొన్నారు. గతంలో ఉన్నంత శారీరక సామర్థ్యం, ఉత్సాహంతో పని చేయడం ఇకపై సాధ్యం కాదని ఆయన



తెలిపారు. వరుణ నియోజకవర్గ ప్రజలు మళ్లీ పోటీ చేయాలని తనపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఇకపై ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.గత కాలపు రాజకీయాలను గుర్తుచేసుకుంటూ.. ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలే డబ్బులు ఇచ్చి గెలిపించేవారని, కానీ నేడు గెలవాలంటే ప్రజలకే డబ్బులు పంచాల్సిన పరిస్థితులు దాపురించాయని సిద్ధరామయ్య ఆవేదన చెందారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ప్రారంభమైన తన 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములను చూశానని, అయితే ఎన్నడూ తన సిద్ధాంతాలకు, అంతరాత్మకు విరుద్ధంగా ప్రవర్తించలేదనే సంతృప్తి తనకు ఉందని వ్యాఖ్యానించారు.2028 నాటికి తన రాజకీయ జీవితం అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. ఎన్నికల బరి నుంచి తప్పుకున్నప్పటికీ, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతుకను వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనను తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, వారి రుణం తీర్చుకోవడానికి తన శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పూర్తి కాలం సీఎంగా కొనసాగాలనుకున్న ఆయనకు హైకమాండ్ షాకిచ్చింది. డీకే శివకుమార్ ను పదవిలో కూర్చోబెట్టారు

## పరారీలో ఉదయ్ కృష్ణారెడ్డి...

**హైదరాబాద్, జూలై 27**:అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సర్వీస్‌కు ఎంపికై, దేశానికి రక్షణగా నిలవాల్సిన ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారి వరుస తప్పిదాలతో తన భవిష్యత్తును తానే స్వయంగా ప్రమాదంలో పడేసుకుంటున్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న సమయంలో చోటుచేసుకున్న వివాదం నుంచి ఇప్పటివరకు ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లీగల్ అడ్వైజ్ తీసుకుని బాధ్యతాయుతంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సిన అధికారి.. ముందస్తు ప్రణాళిక లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ, విచారణాధికారులకు చిక్కకుండా పరారవడం ఆయన లీగల్ పొజిషన్‌ను మరింత బలహీనం చేస్తోంది.ఈ వివాదానికి మూలం పోలీస్ అకాడమీ శిక్షణ కాలంలోనే పడింది. వివాహిత అయిన తోటి మహిళా ట్రైనీ ఆఫీసర్‌తో సన్నిహిత సంబంధం కొనసాగించడం, ఆ తర్వాత వారి మధ్య తలెత్తిన విభేదాలు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కే వరకు వెళ్లడం మొదటి తప్పిదమైతే.. దాన్ని సరిదిద్దుకునే అవకాశం ఉన్న దశలో కేసు తీవ్రతను తగ్గించుకోలేకపోవడం రెండో తప్పిదంగా మారింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సదరు మహిళా అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు



కావడం, అకాడమీ నిబంధనలు మరియు సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల కింద ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌కు గురికావడంతో కెరీర్ మొదటికే ఎసరు వచ్చింది.కేసు నమోదైన తర్వాత పరిస్థితిని నైతికంగా, సాంకేతికంగా ఎదుర్కోవాల్సింది పోయి.. ఆత్మహత్యాయత్నం నాటకం ఆడటం, సూసైడ్ నోట్ పేరుతో మరికొందరిపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ముందుకు రావడం ఉదయ్ కృష్ణారెడ్డి చేసిన మరో పెద్ద పొరపాటు. హైదరాబాద్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం పోలీసుల విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. డిపార్ట్‌మెంట్‌కు, పోలీసులకు ఇచ్చిన రెండు చిరునామాల్లోనూ ఆయన అందుబాటులో లేకపోవడంతో నోటీసులు సైతం అందజేయలేని పరిస్థితి ఏర్పడింది. చట్టాన్ని రక్షించాల్సిన అధికారి స్థానంలో ఉండి, చట్టం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం ఐపీఎస్ అధికారులకు వర్తించే ఆల్ ఇండియా సర్వీసెస్ డిసిప్లిన్ రూల్స్ ప్రకారం తీవ్రమైన నేరం."చట్టం చేతులు చాలా పొడవు.. ఎంత తప్పించుకుంటే అంతగా ఇరుక్కుపోతారు" అనే కనీస స్పృహ ఒక ఐపీఎస్ అధికారికి లేదు. ఉదయ్ కృష్ణారెడ్డి పరారీలో ఉండటం మాని, ధైర్యంగా విచారణాధికారుల ముందుకు వచ్చి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి చట్టపరమైన మార్గాలను అన్వేషించాలి. ఒకవేళ తప్పు జరిగినట్లయితే, చట్టపరిధిలోనే న్యాయపోరాటం చేస్తూ సెటిల్మెంట్ ద్వారా లేదా తక్కువ శిక్షతో బయటపడేలా చూసుకుని సర్వీసును కాపాడుకునే ప్రయత్నం చేయాలి తప్ప.. విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోతే సర్వీస్ నుంచి డిస్మిస్ య్యే ప్రమాదం ముంచుకొస్తుంది. కష్టపడి సాధించిన డ్రీమ్ కెరీర్‌ను నిలబెట్టుకోవాలంటే ఇప్పటికైనా ఆయన విచారణకు అందుబాటులోకి రావడం ఒక్కటే ఏకైక మార్గం

## విజయ్ బాటలో ధనుష్...

**చెన్నై, జూలై 27:**తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. వీ+=, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి.తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్‌ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది.అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడూతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్‌లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు.పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.

# డ్రోన్ అకాడమీ...

హైదరాబాద్, జూలై 27: తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. : సినిమాల్లో కనిపించే అద్భుతమైన డ్రోన్ షాట్లు, రాజకీయ ర్యాలీల్లో తీసే ఏరియల్ వీడియోలు చూసి చాలా మంది డ్రోన్ ఎగరేయాలని అనుకుంటుంటారు. అయితే డ్రోన్‌ను ప్రొఫెషనల్‌గా నడపడం ఒక ప్రత్యేక నైపుణ్యం. అలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. అయితే, ఆధాయం విషయానికి వస్తే.. డ్రోన్ పైలెట్ ఆదాయం మీరు ఎంచుకున్న రంగాన్ని బట్టి మారుతుంది. వేలల్లో నుంచి లక్షల్లో కూడా ఆదాయం లభిస్తుంది.డ్రోన్ అంటే కేవలం ఒకే రకం కాదు. వినియోగాన్ని బట్టి అనేక రకాల డ్రోన్లు ఉంటాయి. వాటి పనితీరు, వినియోగం, భద్రతా నియమాలు, ఆపరేషన్ విధానాలపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి సర్టిఫికెట్ అందుతుంది. దేశంలో విమాన పైలెట్లకు కూడా ఇదే సంస్థ గుర్తింపు ఇస్తుండటంతో ఈ సర్టిఫికెట్‌కు మంచి



ప్రాధాన్యం ఉంది.తెలంగాణ ప్రభుత్వం దీనికోసం ఒక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఈ వెబ్ సైట్ లోకి వెళితే మీకు అందులో ఆప్షన్స్ వస్తాయి. అందులో ఎన్ రోల్ ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే మీకు ఈ సంస్థ అందిస్తున్న కోర్సుల డిటెయిల్స్ కనిపిస్తాయి.

**అందుబాటులో ఉన్న కోర్సులు..**

డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ ఈ కోర్సులో చిన్న, మధ్య తరహా డ్రోన్లను సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్, టర్నింగ్ చేయడం నుంచి పూర్తి స్థాయి ఆపరేషన్ వరకు నేర్పిస్తారు. డ్రోన్ పైలెట్‌గా కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ కోర్సు. రెండు రోజుల డ్రోన్ వర్క్‌షాప్.. ఇప్పటికే డ్రోన్ ఎగరేయడం తెలిసిన వారికి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్, కొత్త మోడళ్లపై అవగాహన కల్పించే శిక్షణ.వ్యవసాయ డ్రోన్ల ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేసే విధానం నేర్పిస్తారు. డ్రోన్ ట్యాంక్ నింపడం, సమానంగా స్ప్రేయింగ్ చేయడం, సురక్షిత వినియోగంపై శిక్షణ ఉంటుంది.డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధానం నేర్పిస్తారు. పోలీస్ శాఖ, రాజకీయ ర్యాలీలు, పెళ్లిళ్లు, ఈవెంట్లు, వీడియో షూటింగ్‌లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.డ్రోన్ ద్వారా భూసర్వే, మ్యాపింగ్, డేటా విశ్లేషణ వంటి నైపుణ్యాలు నేర్పిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ సర్వేల్లో వీటికి మంచి డిమాండ్ ఉంది.వ్యవసాయ డ్రోన్లను అసెంబుల్ చేయడం, లోపాలు గుర్తించడం, మరమ్మతులు చేయడం వంటి సాంకేతిక శిక్షణ అందిస్తారు.డ్రోన్ రంగంలో అత్యధిక అవకాశాలు ఉన్న విభాగాల్లో డ్రోన్ మ్యాపింగ్ ఒకటి. భూముల విస్తీర్ణం, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ స్థలాల సర్వే, మ్యాపింగ్ వంటి పనులు ఇందులో భాగం. సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణ నైపుణ్యం ఉన్న వారికి ఈ విభాగంలో మంచిఆదాయం, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి

# ఎన్టీయే హై పవర్ కమిటీ వర్క్ షురూ...

హైదరాబాద్, జూలై 27:ఇటీవల పేపర్ లీక్ వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలన సృష్టించడంతో కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై సంచలన నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు తావులేకుండా పరీక్షా వ్యవస్థలో సాంకేతిక, నిర్మాణాత్మక సంస్కరణల కోసం వివిధ రంగాల నిపుణులతో హై-పవర్డ్ టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా విడుదల చేసిన వీడియోలో స్పష్టం చేశారు.మొత్తం ఆరుగురు సభ్యులతో కలిపి కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్‌గా టెక్ దిగ్గజం నందన్ నిలేకనిని నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్, ×డీ మాజీ డైరెక్టర్ తపన్ దేశా, మద్రాస్ ×× డైరెక్టర్ కామకోటి, విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణులు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

**కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రత్యేకలు**

నందన్ నీలేకని: ఈయన ప్రముఖ సాంకేతిక నిపుణుడు, ఆధార్ ప్రాజెక్టును రూపొందించింది కూడా ఈయనే. పరీక్షా విధానంలో డిజిటల్ భద్రత, అధునాతన సాంకేతికత వినియోగంపై ఈయన పనిచేయనున్నారు.ఎస్. సోమనాథ్: ఈయన గతంలో ఇస్రో ఛైర్మన్‌గా దేశానికి సేవలు అందించారు. క్లిష్టమైన ప్రాసెస్ ఆటోమేషన్, సెక్యూరిటీ ప్రోటోకాల్స్‌పై మార్గదర్శకత్వం సోమనాథ్ పనిచేయనున్నారు.తపన్ దేశా: ఈయన గతంలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ కమిటీలో ప్రశ్నాపత్రాల భద్రత, సైబర్ భద్రత, లీకేజీల నివారణపై పనిచేయనున్నారు.ప్రొఫెసర్ వి. కామకోటి: ఈ ×× మద్రాస్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ కమిటీ సభ్యులతో కలిసి సాంకేతిక పరీక్షా విధానాలు, సైబర్ సెక్యూరిటీ, ×× వినియోగంపై ప్రత్యేకంగా పనిచేయనున్నారు.అనితా కర్వాల్: ఈమే మాజీ విద్యాశాఖ కార్యదర్శి ప్రస్తుతం ఈ కమిటీలో విద్యార్థుల దృక్పథం, విద్యా



విధానాలు, బోర్డు పరీక్షల సమన్వయం చూసుకోనున్నారు.అమృత్ లాల్ మీనా: ఈయన లాజిస్టిక్స్ నిపుణులు.. దేశవ్యాప్తంగా విరామం లేని, సురక్షితమైన రవాణా, పరీక్షా కేంద్రాల నిర్వహించనున్నారు.

## తెలంగాణ జాగృతికి కొత్త సారథి..

# మాధవికి బాధ్యతలు అప్పగించిన కవిత

**రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి**

**ఫౌండర్ ఛైర్పర్సన్‌గా కొనసాగనున్న కవిత**

**నియామక ఉత్తర్వులు జారీ**

**2006లో తెలంగాణ జాగృతి స్థాపన**

**బతుకమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపులో కీలక పాత్ర**

**కొత్త నాయకత్వంపై కవిత ఆశాభావం**

తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్పర్సన్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలి బాధ్యతలను మారిపల్లి మాధవికి అప్పగించారు. సంస్థ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయమని చెబుతున్న నాయకత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతామని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మారిపల్లి మాధవిని నియమిస్తూ కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి



వస్తుందని స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కొత్త నాయకత్వంలో జాగృతి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన లక్ష్యమని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు గుర్తు చేశారు. ఉద్యమానికి సాంస్కృతిక బలం చేకూర్చడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ప్రత్యేకతను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు సంస్థ నిరంతరం కృషి చేసిందని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకు ప్రయాణం కొనసాగుతుందని వెల్లడించారు. తెలంగాణ పల్లెకే పరిమితమైన బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో జాగృతి విశేష కృషి చేసిందని కవిత పేర్కొన్నారు. బతుకమ్మ ఉత్సవాల ద్వారా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు నిరంతరం పనిచేసిందని వివరించారు.

# నిరసన చేస్తే లాఠీ చార్జే పరిష్కారమా..

న్యూఢిల్లీ, జూలై27:నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతియుతంగా, చట్టబద్ధంగా జరిగే నిరసనల్లో పాల్గొనడం ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేసింది. కేవలం ఆందోళన జరుగుతోందనే కారణంతో లాఠీచార్జ్‌కు దిగడం సరికాదని పేర్కొంది. పోలీసులు హద్దులు మీరి వ్యవహరించి ఉంటే స్వతంత్రంగా దర్యాప్తు జరగాలని సూచించింది.విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'సంసద్ చలో' నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్యలపై దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం విచారించింది. దేశవ్యాప్తంగా నిరసనల సమయంలో పోలీసులు అనుసరించాల్సిన విధానంలో ఏకరూపత అవసరమని అభిప్రాయపడింది. నిరసన జరిగిందనే కారణంతో బలప్రయోగం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా గాయపడిన పోలీసుల కుటుంబాల తరఫున వాదించేందుకు వచ్చిన న్యాయవాదికి కూడా కోర్టు అనుమతి ఇచ్చింది. విద్యార్థులకైనా, పోలీసులకైనా గాయాలు కావడం సమానంగా ఆందోళనకరమేనని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ వ్యాఖ్యానించారు. నిరసనలను ఎదుర్కొనే పోలీసులకు హెల్మెట్లు వంటి రక్షణ పరికరాలు ఎందుకు అందించలేదని రాష్ట్రాలను ప్రశ్నించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని పిటిషన్లను మంగళవారం కలిపి విచారించనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

## శాంతియుతంగా నిరసన తెలిపే

## హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

- మొదటి పేజీ తరువాయి

నిరాకరించలేరు. కేవలం ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగాన్ని సమర్థించలేం. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకుంటే అందుకు ఒక నిర్దిష్ట ప్రోటోకాల్ ఉండాలి. అలాంటి నిరసనలకు తగిన స్థలాన్ని కూడా కల్పించాలి. అందులో ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే సంఘవిద్రోహ శక్తులు చొరబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వర్తించే అంశం. ఒకే విధమైన ప్రోటోకాల్ అవసరం ఉంది. ఎవరి బాధ్యతలు ఏమిటి? ఎలాంటి తప్పనిసరి మార్గదర్శకాలు ఉండాలి? అనే విషయాలను పరిశీలిస్తాం. ఈ ప్రక్రియలో స్వీయ క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమైనది" అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

**పోలీసుల భద్రత కూడా ముఖ్యమే**

విచారణ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, కాలిన్ గోన్సాల్వెస్, వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. మరోవైపు విచారణ సందర్భంగా నిరసనల్లో కొందరు పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని ఒక న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జోయ్‌మాల్య బాగ్చీ, "వారు ఎవరైనా సరే, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదే. పోలీసు సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమైనది. వారికి తగిన భద్రత ఎందుకు కల్పించలేదో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరే అంశాన్ని కూడా పరిశీలిస్తాం" అని అన్నారు. పోలీసుల కుటుంబ సభ్యులు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ఇతర పిటిషన్లతో కలిసి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

## పాలమూరు జిల్లాల్లో మాల్దీవుల తరహాలో సోమశిల

- మొదటి పేజీ తరువాయి

మార్గాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పర్యాటకులకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమ్రాబాద్ అడవులను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, స్థానిక చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా రూ.13.75 కోట్లతో ఎకో టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. అటవీశాఖ, అటవీ అభివృద్ధి సంస్థ, పర్యాటక అభివృద్ధి సంస్థలు ఇటీవల ఈ ప్రణాళికపై చర్చించగా.. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట, ఫర్హాబాద్ ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లు రూపుదిద్దుకోనున్నాయి.మన్ననూర్ అభివృద్ధికి రూ.7.20 కోట్లను కేటాయించగా.. ఈ నిధులతో ఫర్హాబాద్‌లో కొత్త వాచ్ టవర్, ప్రతాపరుద్ర కోట అభివృద్ధి, ఉమామహేశ్వరం ఆలయం వద్ద గెజిబోకు రూ.70 లక్షలు, ఆధునిక సఫారీ వాహనాలు, ప్రత్యేక టూరిస్టు బస్సులకు రూ.3.5 కోట్లు, ప్రధాన ప్రవేశ ద్వారాలకు రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. ఇక కృష్ణా నది బ్యాక్‌వాటర్ అందాలతో ఆకట్టుకునే సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూ.5.50 కోట్లతో ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా హైస్పీడ్ జెట్ స్కీయింగ్‌కు రూ.కోటి, ఎకో ఫ్రెండ్లీ వసతికి రూ.కోటి, సన్‌సెట్ బోటింగ్‌కు రూ.1.50 కోట్లు, ట్రైల్స్, ఎటీవీ రూట్లు, వ్యూపాయింట్లకు రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నారు.సలేశ్వరం-మన్ననూర్ సర్క్యూట్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా.. ఇక్కడ మన్ననూర్ గేట్‌వే, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ట్రెక్కింగ్, సందర్శకుల ప్రవేశ-నిష్క్రమణ వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. చెంచుల జీవన విధానం తెలుసుకునే కేంద్రం, సావనీర్ షాప్‌లను కూడా ఇక్కడ అభివృద్ధి చేయనున్నారు. మరోవైపు దోమలపెంటలో కృష్ణా బ్యాక్‌వాటర్‌లో దోమలపెంట నుంచి అక్కమహాదేవి గుహల వరకు క్రూయిజ్ బోటు సేవలను ప్రారంభించనున్నారు. ఒక్కోటి 12 సీట్లు ఉండే మూడు బోట్లతో ఈ సేవలను నిర్వహించడానికి రూ.55 లక్షలు కేటాయించారు. సందర్శకుల వసతి, వ్యూపాయింట్ల ఏర్పాటు ద్వారా దోమలపెంటను కొత్త పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రాజెక్టును అత్యంత వ్యూహాత్మకంగా మూడు దశల్లో అమలు చేయనున్నారు. తొలి దశలో 2026-27 నాటికి సలేశ్వరం సర్క్యూట్, సోమశిల, దోమలపెంట మార్గాలను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో 2027-29 నాటికి ఫర్హాబాద్ వాచ్ టవర్, ప్రతాపరుద్ర కోట, ఉమామహేశ్వరం గెజిబో, సోమశిలలో జెట్ స్కీయింగ్, సన్‌సెట్ బోటింగ్, దోమలపెంట క్రూయిజ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. తుది దశగా 2030 నాటికి కొత్త సఫారీ వాహనాలు, సోమశిలలో ఎకో ఫ్రెండ్లీ రిసార్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

- మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది. పోర్టల్ డిజైన్, సాంకేతిక లోపాలు, వాటి వల్ల ప్రజలకు లేదా ప్రభుత్వానికి ఎదురైన సమస్యలను కూడా పరిశీలించనుంది.అధికార లావాదేవీలు, రెవెన్యూ నష్టానికి దారితీసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్న ఎస్ఈటీ, ఈ వ్యవహారంలో విదేశీ సంస్థల ప్రమేయం ఉందా అనే కోణాన్ని కూడా పరిశీలించనుంది. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుంది. అవసరమైతే మధ్యంతర నివేదికలను కూడా అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక విచారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## నీట్ లీకేజీపై విద్యార్థుల పోరాటమే విజయం

- మొదటి పేజీ తరువాయి

ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణలోని 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత (బీఆఖ జతీబఅఆవ్ర), అధ్యాపకుల కొరత (షీఖెఙీ జతీబఅఆవ్ర)తో తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు రూ.1,000 కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రూపాయి కూడా విడుదల చేయలేదు. ఉపాధ్యాయులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక విద్యా వ్యవస్థ కుదేలైందని రాంచందర్ రావు గారు మండిపడ్డారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ.. యువతకు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, విద్యాభరోసా కార్డులు, విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు, ప్రైవేట్ ఉద్యోగాల్లో 75% స్థానికులకు రిజర్వేషన్లు, యూత్ కమిషన్, ఎంప్లాయిమెంట్ సపోర్ట్ సిస్టమ్ వంటి ప్రతి హామీ గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. విద్యాశాఖను యువ నాయకుడికి అప్పగిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ మాటను కూడా నిలబెట్టుకోలేదని, విద్యాశాఖలో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని రాంచందర్ రావు గారు డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే విద్యాశాఖ బాధ్యతలను కాంగ్రెస్ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అప్పగించి నిరూపించుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా యువత ప్రధాని మోదీ గారి నాయకత్వంలోని బీజేపీ పైనే విశ్వాసం ఉంచారని, అందుకే బీజేపీ అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు.మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్' డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ తరఫున ఎన్. రాంచందర్ రావు గారు ఘనంగా నివాళి అర్పించారు. యువత, విద్యార్థుల అభ్యున్నతే కలాం జీవిత లక్ష్యమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థపై దృష్టి సారించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని రాంచందర్ రావు కోరారు.

## సిరిసిల్లలో ఏఐ టీచర్

సిరిసిల్ల, జూలై 27:తెలంగాణ విద్యారంగంలో మరో వినూత్న అడుగు పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలి హ్యూమనాయిడ్ రోబో టీచర్ అందుబాటులోకి వచ్చింది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్ను పాఠశాలకు బహుమతిగా అందించారు. బెంగళూరుకు చెందిన ఇండస్ సంస్థ రూపొందించిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ విద్యార్థులతో నేరుగా సంభాషించడంతోపాటు.. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.. పాఠ్యాంశాలను సులభంగా వివరించడం వంటి ప్రత్యేక సామర్థ్యాలను కలిగి ఉంది.ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబో టీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆ హ్యూమనాయిడ్ రోబో టీచర్‌తో మాట్లాడేందుకు, సందేహాలు అడిగేందుకు ఆసక్తి చూపగా.. కొత్త తరహా ఏఐ బోధన వారిని చాలా బాగా ఆకర్షించింది. విజువల్ ప్రజెంటేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సమాధానాలతో పాఠాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పొరేట్, ఇంటర్నేషనల్ లెవల్ టెక్నాలజీ విద్యను చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇండస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. శాస్త్ర విజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ విప్లవానికి ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ నాంది పలుకుతుందని.. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ తరహా సదుపాయాలు విస్తరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## టీఆర్పీ పార్టీ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్ పై పీడీ యాక్ట్ నమోదు

**పరారీలో వట్టె జానయ్య యాదవ్**



**సూర్యాపేట:**టీఆర్పీ పార్టీ జనరల్ సెక్రటరీ వట్టె జానయ్య యాదవ్ పై అధికారులు పీడీ యాక్ట్ నమోదు చేసారు. రూ.73 కోట్ల విలువైన ధాన్యాన్ని వట్టె జానయ్య పక్కదారి పట్టించాడని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్ధారించారు. సూర్యాపేట జిల్లా బాలెంల పరిధిలోని వజ్ర రైస్ కార్పొరేషన్, వజ్ర వికాస్ రైస్ మార్గులో రూ.73 కోట్ల విలువైన 29,188 టన్నుల ధాన్యాన్ని వట్టె జానయ్య యాదవ్ మాయం చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల వట్టె జానయ్య యాదవ్ కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేసారు. వడ్లను అక్రమంగా తరలిస్తున్న లారీలను అదుపులోకి తీసుకుని, రెండు మిల్లులలోని ధాన్యాన్ని సీజ్ చేసారు

## ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నేతలు కబ్జా చేస్తున్నారు

**ఎమ్మెల్యే మాధవరం**



**హైదారాబాద్:**కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

### ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

## జూరాలకు పోటెత్తిన వరద

- జూరాల ప్రాజెక్టును తాకిన కృష్ణా జలాలు
- ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం
- ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటి విడుదల
- త్వరలో శ్రీశైలంకు చేరనున్న వరద నీరు
- కొల్లాపూర్ లిఫ్ట్ ద్వారా రిజర్వాయర్లకు నీటి విడుదల



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీటిని అందిస్తామని ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. మరోవైపు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మహాత్మాగాంధీ లిఫ్టు ఇరిగేషన్ (ఎంజీఎల్ఐ) ద్వారా సోమవారం నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపుతామని, ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 శాతం మేర రుతుపవనాలు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి.

## కేంద్రం లెక్కల్లో ఏపీ ఘనత..

**పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో అద్భుతమైన ప్రగతి**

**2025-26లో 3,865 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి**

**గత ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు నాలుగు రెట్లు అధికం**

**లోక్‌సభలో వివరాలను వెల్లడించిన కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ**

**ప్రభుత్వ విధానాలతోనే ఈ అపూర్వమైన వృద్ధి సాధ్యమైందని వెల్లడి**

**2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం**

పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ అద్భుతమైన ప్రగతిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం ఏకంగా 3,865.63 మెగావాట్ల మేర కొత్త ఇంధన సామర్థ్యాన్ని జోడించింది. ఈ విషయాన్ని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ లోక్‌సభలో వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు నాలుగు రెట్ల పెరుగుదల కావడం గమనార్హం. తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ ఎం.కె. విష్ణు ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం ఈ గణాంకాలను పార్లమెంటు ముందు ఉంచింది. ఈ లెక్కల ప్రకారం.. 2024-25లో ఏపీలో 1,085.15 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం జతకాగా, 2025-26లో అది అనూహ్యంగా 3,865.63 మెగావాట్లకు చేరింది. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రంగంలో అపూర్వమైన వృద్ధి నమోదైందని, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన గమ్యస్థానాల్లో ఒకటిగా ఏపీ నిలిచిందని అధికారిక ప్రకటన పేర్కొంది. గత కొన్నేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఈ పురోగతి స్పష్టంగా కనిపిస్తుంది. 2021-22లో 125.42 మెగావాట్లు, 2022-23లో 148.62 మెగావాట్లు, 2023-24లో కేవలం 59.15 మెగావాట్ల సామర్థ్యం మాత్రమే పెరిగింది. అయితే, 2024-25 నుంచి ఊపందుకుని 1 గిగావాట్ (1000 మెగావాట్లు) దాటిన వృద్ధి, తాజాగా దాదాపు 3.9 గిగావాట్లకు చేరడం రాష్ట్రంలో ఈ రంగం పుంజుకుందనడానికి నిదర్శనం. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతులు, మెరుగైన అమలు, పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెట్టడం వంటివి ఈ వృద్ధికి కీలక కారణాలని అధికారిక ప్రకటన వివరించింది.

# తెలంగాణలో గ్రామీణ ప్రగతికి బాటలు

**హైదరాబాద్, జూలై 27:**తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా హ్యామ్ విధానంలో 18,472 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల పనులకు టెండర్లు పూర్తయ్యాయి. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగులో ఆగస్టు రెండో వారంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పనులను ప్రారంభిస్తారు. రవాణా సౌకర్యం లేని 179 మారుమూల గ్రామాలకు సైతం ఈ పథకం ద్వారా కొత్త రోడ్లు దక్కనున్నాయి.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు రంగం సిద్ధమైంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన కార్యాచరణ ప్రకారం.. వచ్చే నెలలో ఈ బృహత్తర ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ముందడుగు వేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల విస్తరణ, ఆధునికీకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం నమ్ముతోంది.



ఇందులో భాగంగానే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానించేందుకు సరికొత్త ప్రణాళికలకు రూపకల్పన చేసింది. ఇప్పటికే మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలతో అనుసంధానిస్తూ డబుల్ రోడ్లు వేయగా.. ఇప్పుడు గ్రామాల్లోని రోడ్లపై సర్కార్ ఫోకస్ పెట్టింది.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ రోడ్ల నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభంకానున్నాయి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకొని కార్యచరణ సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ విధానంలో 6,703 గ్రామాలను కలుపుతూ 18,472 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రాథమిక దశలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రహదారుల విస్తరణ, పునర్నిర్మాణ పనుల నిమిత్తం ఇప్పటికే టెండర్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటివరకు ఎలాంటి రవాణా లేదా రోడ్డు సౌకర్యం నోచుకోని 179 మారుమూల గ్రామాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ 934 కిలోమీటర్ల మేర రహదారులను ప్రాధాన్య క్రమంలో నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టుకు అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం పంచాయతీరాజ్ శాఖ భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుమతి కోరుతూ అధికారికంగా లేఖ రాసింది. ఈ నెలాఖరు నాటికి ఆమోదం లభిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమోదం రాగానే... వచ్చే నెల 15 నాటికి నిర్మాణ సంస్థలతో అధికారిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆ తర్వాత ఆగస్టు రెండో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పనులు ప్రారంభమై.. రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పనులు వేగవంతం కానున్నాయి. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంటున్నారు.

# క్యూర్ లో ఇళ్ల నిర్మాణ అడుగులు

**హైదరాబాద్, జూలై 27:**గ్రేటర్ హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ పథకం సందేహాల నివృత్తికి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్‌సెంటర్ నంబరు 040-24603572ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రూ.10 వేల దరఖాస్తు రుసుం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తామని.. ఎటువంటి రాజకీయాలకు తావుండదని మంత్రి స్పష్టం చేశారు.క్యూర్ పరిధిలో పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేసేందుకు హౌసింగ్ బోర్డు ప్రత్యేక కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో శనివారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కాల్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు గూడు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ పథకంపై ఎలాంటి గందరగోళం, అపోహలకు గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే ఈ కాల్‌సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపుల ప్రక్రియ, ఇళ్ల కేటాయింపులపై పూర్తి అధికారిక సమాచారం కోసం ప్రజలు 040-24603572 నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. ప్రజలు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఈ కాల్ సెంటరుకు ఫోన్ చేయాలని మంత్రి కోరారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ నాలుగు భాషలలో అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనివల్ల వివిధ ప్రాంతాలకు చెందిన నగర ప్రజలు తమకు నచ్చిన భాషలో అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించడానికి వీలవుతుంది.క్యూర్ పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణ లక్ష్యంలో భాగంగా.. తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సిఫారసులకు తావులేకుండా పారదర్శక విధానాన్ని అవలంబిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే ప్రజలు తాము ఏ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుంది. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కచ్చితంగా ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తారు.దరఖాస్తు సమయంలో చెల్లించాల్సిన రూ. 10 వేల మొత్తాన్ని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి. నకిలీ దరఖాస్తులను నియంత్రించడానికి, ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతను పాటించడానికి ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరికైనా ఇల్లు మంజూరు కాకపోతే ఎలాంటి కోతలు లేకుండా ఆ మొత్తాన్ని తిరిగి అదే ఖాతాకు వాపసు పంపిస్తారు. కాగా, ఈ కాల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొని ప్రాజెక్టుకు సంబంధించిన విధివిధానాలను వివరించారు



**కేటుగాళ్ల పట్ల జాగ్రత్త- సీపీ**

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కేటాయింపు ప్రక్రియను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసే అవకాశం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. లబ్ధిదారులు, సాధారణ ప్రజలు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రూ.10 వేల ముందస్తు డిపాజిట్ పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ కాల్స్, మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. 'ఈ రోజే ఆఖరు తేదీ, వెంటనే చెల్లించకపోతే ఇల్లు రాదు' అంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించి సులువుగా డబ్బులు గుంజడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తారని తెలిపారు. అంతేకాకుండా.. వాట్సాప్ ద్వారా అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను పంపి మొబైల్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి లింక్స్ అస్సలు ఓపెన్ చేయవద్దని చెప్పారు.అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లను పోలి ఉండే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించి అమాయకుల వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు సేకరిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ గృహనిర్మాణ పథకంలో దళారులకు, మధ్యవర్తులకు ఎలాంటి పాత్ర లేదని సజ్జనార్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్, ఓటీపీలను అపరిచితులకు ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు. స్క్రీన్ షేరింగ్, రిమోట్ యాక్సెస్ యాప్‌లను ఇతరుల మాటలు నమ్మి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదని హెచ్చరించారు. డబ్బులు రీఫండ్ పొందడానికి ఎప్పుడూ యూపీఐ పిన్ ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అజాగ్రత్త వల్ల సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు సూచించారు.

# ఏసీబీ హంట్...

**భయపడుతున్న అవినీతి అధికారులు**



**హైదరాబాద్, జూలై 27:**పుట్టల నుంచి పాములు బయటికి వస్తున్నాయి అనే విధంగా తెలంగాణలో అవినీతి అధికారుల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఏసీబీ దాడులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగుతున్నాయి. ఇన్నాళ్లుగా చిన్న స్థాయి అధికారుల మీద పడ్డ శాఖ ఇప్పుడు పెద్ద తలకాయల మీద దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీకి పూర్తి స్థాయి స్వేచ్ఛ ఇవ్వడంతో అధికారులు ఎవరిని వదిలిపెట్టకుండా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేవలం సాధారణ తనిఖీలు కాకుండా పక్కా సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో వేళ్లూనుకున్న లంచావతారాలను పట్టుకోవడానికి ఏకంగా ఒక పెద్ద వ్యూహాత్మక ఆపరేషన్‌ను ప్రారంభించారు.అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటివరకు ప్రధానంగా రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖల మీదనే ప్రధానంగా దృష్టి సారించారు. ఈ దాడులలో పట్టుబడిన వారిలో ఎక్కువగా గ్రూప్ వన్, గ్రూప్ టూ కేడర్‌కు చెందిన అధికారులే ఉన్నారు. అయితే ఇప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో పాటు ఏకంగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల అవినీతి బాగోతం మీద కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు స్పష్టమైన సమాచారం వస్తోంది. ఇటీవల పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డీఎస్పీ సంగిరెడ్డి భీమిరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. సరిగ్గా 2019 నాటి పాత కేసును మళ్లీ తవ్వి తీసిన పోలీసులు అతని అక్రమ సామ్రాజ్యాన్ని మొత్తం బట్టబయలు చేశారు. కేవలం ఒక డీఎస్పీ స్థాయి అధికారి ఏకంగా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులను కూడబెట్టడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన ఒక ఏఈ స్థాయి అధికారి కూడా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అయితే వీరంతా కూడా కేవలం బినామీలు మాత్రమేనని, అసలు సూత్రధారులు, పాత్రధారులు తెరవెనుక వేరే ఉన్నారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. కొంతకాలంగా కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. వారంతా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఆస్తులు సంపాదించారనే పక్కా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు సమగ్రమైన వివరాలు సేకరించి రంగంలోకి దిగారు. అక్రమంగా సంపాదించిన అధికారుల చిట్టా మొత్తం సిద్ధం చేసుకున్న అధికారులు త్వరలోనే వారిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర బ్యూరోక్రసీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ దాడుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుగులేకుండా చెలామణి అయిన కొందరు ఉన్నతాధికారులు ఇప్పుడు ఏసీబీ నిఘా నీడలో భయంతో వణికిపోతున్నారు. పదేళ్ల కాలంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకున్న నాయకులకు కొమ్ముకాసిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇప్పుడు ఏసీబీ ఉచ్చులో చిక్కుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. పాముల వేట ముగిసి ఇప్పుడు అసలైన అనకొండల గుట్టు రట్టవుతుండటంతో రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చ జరుగుతోంది. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా వేల కోట్ల విలువైన బినామీ ఆస్తులను జప్తు చేసే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఈ దాడులతో కింది స్థాయి ఉద్యోగులు సైతం లంచాలు తీసుకోవడానికి భయపడేలా అధికార యంత్రాంగంలో ఒక సరికొత్త భయం, స్పష్టమైన మార్పు స్పష్టంగా కనిపిస్తున్నాయి

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు



**హైదరాబాద్:**మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి వినమ్ర నివాళులర్పించారు. భారత అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధిలో విశేష కృషి చేసి, రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో డాక్టర్ అబ్దుల్ కలాం పాత్ర చిరస్మరణీయమని స్మరించుకున్నారు.రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా, ఉపాధ్యాయుడిగా వారు చూపిన నిబద్ధత, నిరాడంబర జీవనం, అసాధారణ ప్రతిభకు, అచంచలమైన దేశభక్తికి ప్రతీకగా నిలిచిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## వైసీపీ మాజీ మంత్రి రోజాకు నోటీసులు

**తిరుపతి:** తిరుపతి ఈస్ట్ పోలీసులు వైసీపీ మహిళా నేత, మాజీ మంత్రి ఆర్కే రోజాకు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 30న విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించిందని రోజా ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారని, బెదిరింపులకు భయపడేది లేదని ఆమె స్పష్టం చేశారు.

# డిబిసిడిఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**శాఖాపరమైన సమగ్ర విచారణ జరపాలి**

**PDSU రాష్ట్ర అధ్యక్షుడు కె. పవన్ కుమార్ డిమాండ్**




**వనపర్తి జులై 27 ;**వనపర్తి జిల్లా ఐదీజణూను తక్షణమే సస్పెండ్ చేసి, సమగ్ర శాఖాపరమైన విచారణతో పాటు క్రిమినల్ విచారణ జరపాలి -- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘు(ూణూఖ) రాష్ట్ర అధ్యక్షుడు కె. పవన్ కుమార్ డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల భద్రతలో లోపాలు, హాస్టళ్ల నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు అత్యంత ఆందోళనకరమైన విషయంగత సంవత్సరం (2025 నవంబర్) కొత్తకోట ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి చెందిన ఆత్మకూరు విద్యార్థి నందు హాస్టల్ పర్యవేక్షణలో లోపాల కారణంగా బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.అలాగే కొత్తకోట ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో 31 మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రిలో చేరిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాంటి ఘటనల అనంతరం సంబంధిత అధికారులను తాత్కాలికంగా సస్పెండ్ చేసి, తిరిగి అదే హాస్టల్‌లో పోస్టింగ్ ఇవ్వడం ప్రభుత్వ పరిపాలనపై అనుమానాలకు తావిస్తోంది. ఈ నిర్ణయాలు ఏ నిబంధనల ప్రకారం తీసుకున్నారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.వనపర్తి ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ఒక విద్యార్థిని అదృశ్యమైన ఘటనలో, పోలీసు స్టేషన్‌లో ఖీ×= నమోదు అయ్యే వరకు సంబంధిత అధికారులు శాఖకు, జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. వాస్తవాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అలాగే ఒక హాస్టల్ వార్డెన్ గత అనేక సంవత్సరాలుగా అదే జిల్లాలో కొనసాగుతూ, బదిలీ అనంతరం తిరిగి డిప్యూటేషన్‌పై వచ్చిన విధానం, విద్యార్థుల హాజరు, ఆహార సరఫరా, నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలను స్వతంత్రంగా విచారించాలి.వనపర్తి ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో హాస్టల్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు, ప్రవేశాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా అత్యంత తీవ్రమైనవి. ఈ అంశాలపై జిల్లా స్థాయి లేదా విజిలెన్స్ విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి.ఇటీవల (ఈ నెల 25వ తేదీన) ఆత్మకూరుకు చెందిన డిగ్రీ విద్యార్థి హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో బయటకు వెళ్లి కాలువలో పడి మరణించిన ఘటనపై కూడా పూర్తి స్థాయి మేజిస్ట్రియల్ విచారణ నిర్వహించి బాధ్యులను గుర్తించాలన్నారు.ఈ అన్ని ఘటనల నేపథ్యంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి తన పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారా అనే అంశంపై శాఖాపరమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.**DBCDO** పర్యవేక్షణలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ప్రధాన లోపాలు:బీసీ హాస్టళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించకపోవడంవిద్యార్థుల హాజరు, ప్రవేశాల ధృవీకరణలో నిర్లక్ష్యం.ఆహార నాణ్యత, పరిమాణాన్ని పర్యవేక్షించడంలో వైఫల్యం.ప్రభుత్వ నిధుల వినియోగంపై సమీక్ష లేకపోవడం.స్టాక్ రిజిస్టర్లు, క్యాష్ బుక్స్, బిల్లులు, వౌచర్లను పరిశీలించకపోవడం– నకిలీ బిల్లులు, డూప్లికేట్ క్లెయిమ్‌లు వంటి ఆరోపణలను గుర్తించి చర్యలు తీసుకోకపోవడం– నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం.ప్రభుత్వ ఉత్తర్వులు , శాఖ మార్గదర్శకాల అమలును పర్యవేక్షించడంలో విఫలం కావడం.తనిఖీ నివేదికలను ఉన్నతాధికారులకు సమయానికి సమర్పించకపోవడం.పర్యవేక్షణలో నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భద్రత, సంక్షేమం దెబ్బతినడం మరియు ప్రభుత్వానికి ఆర్థిక నష్టం కలిగే పరిస్థితులు ఏర్పడినట్లు వచ్చిన ఆరోపణలు.

**PDSU డిమాండ్లు:**

1 వనపర్తి జిల్లా ఐదీజణూను విచారణ పూర్తయ్యే వరకు తక్షణమే సస్పెండ్ చేయాలి. 2. సంబంధిత హాస్టల్ వార్డెన్లపై శాఖాపరమైన మరియు అవసరమైతే క్రిమినల్ విచారణ చేపట్టాలి. 3. విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజన్, మిస్సింగ్ ఘటనలపై న్యాయపరమైన లేదా మేజిస్ట్రియల్ విచారణ జరపాలి. 4. బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రస్థాయి ప్రత్యేక బృందంతో అన్ని హాస్టళ్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. 5. బాధ్యులపై సేవా నియమావళి మరియు వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. 6. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్టల్‌లో బాధ్యతాయుతమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలి.

# పండించే పంటలు మార్పు ను చేస్తేనే మన జీవితం మారుతుంది...

**అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి**

**నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**రైతులకు విత్తన మేళా, అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**ఎల్ నినో ప్రభావం తో వర్షపాతం నమోదు తక్కువగా ఉంది...**

**జోగులాంబ గద్వాల,జులై27(స్కై న్యూస్):** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో రైతు వేదిక భవనం దగ్గర రైతుల విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్, వ్యవసాయ శాఖ,హార్టికల్చర్ అధికారులు, పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.రైతు విత్తన మేళా కేంద్రమును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రైతు విత్తన మేళా స్టార్స్ ను ఎమ్మెల్యే సందర్శించారు.రైతులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మొక్కజొన్నను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఎనినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.వర్షాలు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టి, వ్యవసాయ అధికారులు తక్కువ నీటితో పండే పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి అని తెలపారు.వర్షపాతం తక్కువ ఉండటం వల్ల ప్రాజెక్టులలో నీళు లేనందున సాగునీరు అందించే అవకాశం లేదు కావున వీలైనంతగా వరి పంటను తగ్గించాలి అని రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కూరగాయలు ఆకుకూరలు, పండ్లు సంబంధించిన పంటలను పండించాలి తక్కువ దిగుబడితో ఎక్కువ లాభం వచ్చే విధంగా రైతులు వాటి వైపుగా మార్పు చెందాలని ఇప్పుడే మన జీవిత విధానంలో కూడా మార్పు చెందుతుందని తెలిపారు.ఎల్ నినో కారణంగా వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు.నీటి దశలవారీగా పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలి అని అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సలహాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని పంటలు పండించాలి అని అన్నారు.పశువులకు తాగునీరు, మేత కొరత రాకుండా మేత విత్తనాలను రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలి అని అన్నారు. గ్రామస్థాయిలో నీటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడిన వాళ్ళం అవుతామని ప్రతి ఒక్కరి చే మొక్కలు నాటించాలి అని అన్నారు.నీళ్లు లేకపోతే విద్యుత్ సమస్యలు కూడా ఏర్పడుతుంది కరెంటు నీటితోనే తయారవుతుంది కాబట్టి కొంత వరకు విద్యుత్ సమస్యలు కూడా ఏర్పడే ప్రభావం ఉంటుంది అని పేర్కొన్నారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను పాటించడం వల్ల పంట నష్టాలను తగ్గించుకోవచ్చు అని, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి అని అన్నారు. అన్ని శాఖల అధికారులతో ఎల్ నినో ప్రభావం, తగు జాగ్రత్తల గురించి ఆదేశించారు.ప్రకృతిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించవచ్చు, ఎల్ నినో ప్రభావాన్ని ధైర్యంగా, సమిష్టి కృషితో ఎదుర్కొని అధికారులు సూచించిన సూచనల సలహాలను పాటించాలని రైతులకు తెలిపారు. రైతులు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే రైతుల అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.అధికారులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంట పండించుకోవడానికి మేము సూచించే సూచనలను పాటించి పంటలను పండించుకోవాలి ప్రస్తుతం ఎలినోవా ప్రభావంతో నీళ్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు ప్రతి



గ్రామం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులు పండించే పంటల గురించి వివరంగా తెలపడం జరుగుతుందని తెలిపారు.తక్కువ నీటితో పండే పంటలను పండించుకోవడానికి అధికారులు సూచించిన పంటలను వేయడం వల్ల రైతులకు నష్టం లేకుండా పంటలను పండించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఎలెనోవా ప్రభావం వల్ల ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను ఋతు సంబంధ పరిస్థితులు మారుతుంది కాబట్టి రైతులు మారుతున్న పరిస్థితులకు మార్పు పంటలను వేస్తే రైతులకు మంచి గిట్టుబాటు ధరలు వచ్చి రైతులు అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు అగ్రికల్చర్ సంబంధించిన ఫామ్ హౌస్ లోన్ ఏర్పాటుచేసి సబ్సిడీలకు పంటలు పండించడానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. అధికారులతో రైతులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, సర్పంచ్ డి. ఆర్ విజయ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డివై రామన్న, ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్, యుగేందర్ గౌడ్, సంజీవ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఆర్టికల్ శాఖ అధికారి , మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ఇంటర్వ్యూలు



**జోగులాంబ గద్వాల, జులై27(స్కై న్యూస్):**గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు మరియు డెమోలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ ఉ అప్లికేషన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ విభాగాలలో గద్వాలలో ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు, **NET/SLET/SET/Ph.D.** సర్టిఫికెట్లు మరియు ఇతర ఆధార పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ మరియు డెమో నందు అభ్యర్థుల బోధనా నైపుణ్యం, విద్యా అర్హతలు, ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ బోనాల పండుగ మహోత్సవం

**ఆత్మకూరు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి**

**ఆత్మకూర్ జులై 27 (స్కై న్యూస్)** ప్రతి సంవత్సరంఆషాడ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవం ఏడాది కూడా 28/7/2026 రోజున ఘనంగా నిర్వహిస్తున్న సంగతి మీకు తెలిసినదే ఈ సంవత్సరం పెద్దమ్మ తల్లి దేవాలయం కమిటీ పాలకమండలి మరియు గ్రామ పెద్దలు బోనాల పండుగను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసుకోవాలని మన గ్రామం తరపున అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయించారుదేవాలయ కమిటీఆత్మకూరు పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మన ఆత్మకూరు పట్టణానికి పూర్వ వైభవం రావాలని ఆకాంక్షిస్తూ ఆత్మకూరు పట్టణ తరపున శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ మున్సిపల్ పాలకమండలి మరియు గ్రామ ప్రజలు అద్వారంలో అమ్మవారికి ప్రత్యేక బోనాలు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 28 ఏడో నెల 2026 సమయం ఉదయం 8 గంటలకు ప్రారంభమైఆత్మకూరు నడిబొడ్డున గల బొడ్రాయి వద్ద నుండి మంగళ వాయిద్యాలు మేళతాళాలు భక్తి గీతాలు నడుమ మన గ్రామం తరపున అమ్మవారి బోనం సమర్పించే పవిత్ర



కార్యక్రమంలోపట్టణ పెద్దలు మహిళలు యువతీ యువకులు భక్తులు మరియు ప్రజలందరూ సకుటుంబం సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాం పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ కమిటీ సమావేశంలోనిర్ణయించడం జరిగింది

## ఆషాఢ గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల



**గద్వాల, జూలై 27(స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరై గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీక అని పేర్కొంటూ, మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డా. ఎం. సమత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యత, మహిళా సాధికారతపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో గోరింటాకు పెట్టుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, మహిళా సాధికారత విభాగం సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కుందారం గణేశాచారికి విశ్వబ్రాహ్మణ జాతిరత్నం నంది అవార్డు ప్రధానం



**హైద్రాబాద్ జులై 27;**లెజెండ్ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ తరపున ఆర్గనేషన్ చైర్మన్ అక్కినపల్లి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఉత్సవం బ్యాంకు డాల్ ఎల్బీనగర్ లో సమాజానికి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న విశ్వబ్రాహ్మణ జాతిరత్నం కుందారం గణేశాచారికి నంది అవార్డు ప్రధానం చేయడం అయినది జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి అమృతస్థాలచే కుందారం గణేష్ చారి కి నంది అవార్డు ప్రధాన చేయబడినది ఎన్టీ రామారావు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు దాదాపు పదిమంది ముఖ్యమంత్రిలతో విశ్వబ్రాహ్మణుల సమస్యలపై మరియు బీసీ సమస్యలపై గల్లి నుంచి ఢిల్లీ వరకు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న గణేష్ చారి గారిని నంది అవార్డుతో సన్మానించడం అయినది ఎన్నో రోజులుగా భారత ప్రధాని రాష్ట్రపతి కేంద్ర మంత్రులతో సమస్యలపై పోరాడుతున్న గణేష్ చారి గారికి ఈ అవార్డు ప్రధానం చేయబడినది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గణేష్ సేవలు గుర్తించి రాష్ట్రపతి అవార్డు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మేరు సంఘం భాస్కర్ సతీష్ చారి విజయ్ నాయక్ రాజు శ్యామల విమల లక్ష్మి వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఎరుగని పద్ధతిలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది హాజరైన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్



**హైద్రాబాద్ జులై 27 ;** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశంలో బీసీల సమస్యలపై తనవంతు పోరాటాన్ని చేస్తానన్నారు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కేంద్రం బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ -- తెలంగాణ మాదిరిగా హాస్టళ్ళు -- గురుకుల పాఠశాలల పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చెయ్యాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగ బద్ధమైన సంస్థగా జాతీయ బి.సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.తనకు ఈ పదవిని ఇచ్చిన ర్యాగా అరుణ్ కుమార్ కు రామకృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు .

## డి.ఏ.పీ. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి-డా. బోగ శ్రావణి



**జగిత్యాల జిల్లా (జూలై27):-** జగిత్యాల జిల్లాలో రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, డి.ఏ.పీ. ఎరువుల ఎమ్మార్పీ ధర ?1,350 మాత్రమే ఉన్నప్పటికీ, కొంతమంది డీలర్లు ఒక్కో బస్తాను ?1,950 వరకు విక్రయిస్తూ రైతుల నుండి అదనంగా ?600 వసూలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఎరువులపై రైతులకు ఉన్న అత్యవసర అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు రైతులకు అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు



# ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేయాలి...



**నాగర్ కర్నూల్ జులై 27 (స్కైన్యూస్)** గత విద్యా సంవత్సరం ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్ లో అక్రమాలు చోటు చేసుకున్నాయని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అభ్యసించే పేద మధ్యతరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా పటిష్టత కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పలు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను అక్రమ మార్గంలో డిప్యూటేషన్లు చేయడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించి డిప్యూటేషన్లను రద్దుచేసి సొంత పాఠశాలలలో విద్యాబోధన చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు రాజు ఉపాధ్యక్షుడు కరుణాకర్ బిజినేపల్లి మండల అధ్యక్షుడు సత్యశిలా సాగర్ నాయకులు మన్యం పావని సురేందర్ రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మధ్యతరగతికి అందుబాటులో మారుతి వాహనాలు.



**నాగర్ కర్నూల్ జులై 27 (స్కై న్యూస్)** మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే ధరలో మారుతి సుజుకి ఇండియా వాహనాలను రూపొందించడం హర్షనీయమని మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో గ్యాస్ యు వి మోడల్ బ్రెజా కొత్త వెర్షన్ ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7.4 లక్షల రూపాయల నుండి వాహనాలను విక్రయించేందుకు నిర్ణయించడం అభినందనీయమని పెట్రోల్ ఇంజన్ ప్రాచుర్యం పొంది ఆటోమేటిక్ గేర్ బాక్స్ తో కొత్త మోడల్ రూపొందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ జయరామ మోటార్స్ కంపెనీ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్లు పడిగే శంకర్ కొత్త గంగాధర్ నాయకుడు రాజేష్ గౌడ్ హరీష్ గౌడ్ ఆవంచ రాజు హర్షవర్ధన్ రెడ్డి నాగేష్ చారి కానాపురం ప్రదీప్ బ్రాంచ్ సిబ్బంది గిరిధర్ గౌడ్ మహేందర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాయనమైన భోజనం అందించాలి

**పాఠశాల వసతులు మధ్యాహ్నం భోజనం పరిశీలించిన సర్పంచ్**



**ఉట్కూరు జూలై 27( స్టై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు విద్యార్థులకు మెమో ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కొత్తపల్లి సర్పంచ్ నర్సింలు అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల పరిధిలోని కొత్తపల్లి పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రత విద్యార్థుల హాజరు మధ్యాహ్నం భోజన నాణ్యత తాగునీటి సౌకర్యం తరగతి గదుల పరిస్థితి ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. చదువుతోపాటు విద్యార్థులను వివిధ రంగాల్లో ప్రదీప్ వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు. పంచాయతీ కార్యదర్శి శివశంకర్. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో అధిక లాభాలు వచ్చే పంటలు సాగు చేయాలి

**మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలు మార్చుకోవాలి**



**ఉట్కూరు జులై 27 ( స్కై న్యూస్ )** ఎల్ నీ నో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ నీటితో అధిక దిగుబడి అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని ఉట్కూరు సింగిల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సి. సూర్య ప్రకాష్ రెడ్డి. మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా అవుట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు మేళా నిర్వహించి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటి అవసరమాయే పప్పు ధాన్యాలు. చిరుధాన్యాలు.నూనె గింజల.పంటలను సాగు చేయడం ద్వారా ఖర్చు తగ్గించుకొని మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలను అనుసరించాలని వ్యవసాయ శాఖ అధికారుల సూచన తప్పనిసరిగా పాటించాలని కోరారు. రైతులు నేల పరీక్షాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని దువికరించిన విత్తనాలనే ఉపయోగించాలని సూచించారు. డ్రిప్. వంటి సూక్ష్మ నీటి పరుదల పద్ధతులను వినియోగించడం ద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు అవసరమని. శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబిస్తే నష్టాలను తగ్గించుకొని మంచి లాభాలు పొందవచ్చని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ సింగిల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సి. సూర్య ప్రకాష్ రెడ్డి. మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి. ఏ ఈ ఓ స్వరూపారాణి. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు కొక్కు లింగం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కుల మనుగడ సాధ్యం...





**నాగర్ కర్నూల్ జులై 27( స్కైన్యూస్)** ఐక్య పోరాటాల ద్వారా కార్మికుల హక్కులను కాపాడుకోవచ్చని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు సోమవారం ఏఐటియుసి మూడవ జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లాలోని తాడూరు మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహాసభలకు మాడుగుల నరసింహారెడ్డి అధ్యక్షత వహించక వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించడంతోపాటు యాజమాన్యాల మెడలు వంచి జీతాలు పెంచడం జరిగిందని తెలిపారు. మహాసభల లో అనేక తీర్మానాలను ప్రవేశపెట్టారు అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులుగా జిలకర శంకర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగ బిజ్జ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారేడు శివశంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా రవీందర్ కిరణ్ కుమార్ చిన్నపాగా శ్రీనివాసులు సహాయ కార్యదర్శులుగా బండి లక్ష్మీపతి మాడుగుల నరసింహ దాంగట్ల వెంకటస్వామి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా పులిజాల పరుశరాములు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శివుడు కోశాధికారిగా శేఖర్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నరేష్ లక్ష్మయ్య రామయ్య విష్ణు శ్రీనివాసులు కృష్ణ శేఖర్ సైదులు యాదయ్య లను ఎన్నుకున్నారు

# పాఠశాలల విద్యార్థులపై నిర్లక్ష్యం వీడాలి....

**అన్ని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి**

**సమస్యల పరిష్కారానికి తనిఖీలు చేపట్టాలి**



**నాగర్ కర్నూల్ జులై 27( స్కై న్యూస్)** గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులను కల్పించడంతోపాటు వారి ఆరోగ్యం పై ప్రత్యేక వైద్య పరీక్షలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ లకు వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆహారం తినే 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మరవకముందే జిల్లాలోని కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ఊడిపడి విద్యార్థులు గాయపడడం జరిగిందని ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని మండిపడ్డారు. సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సొంత భవనాలు నిర్మించి కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గంగోజి రాజు శిరీష జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# నిరంతరం సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయాలి

**జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ జులై 27( స్కై న్యూస్)** జిల్లా అధికారులు ప్రతి వారంలో రెండు రోజులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని వివరాలను ఎక్స్ సోషల్ మీడియా వేదికలో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ ఆదేశించారు సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు నాణ్యమైన భోజనం అంది విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహాల తనిఖీలు నామమాత్రంగా కాకుండా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా పర్యటించాలని ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న ప్రతి విద్యార్థికి అనేక సదుపాయాలను కల్పిస్తున్నారని వాటిని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి బంగారు భవిష్యత్తుకు దోహదంపడే విధంగా చర్యలు తీసుకొని విద్య ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు భోజనం అందుతుందా లేదా పరిశీలించాలన్నారు అదేవిధంగా వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలన్నారు. వసతి గృహాలలో మరుగుదొడ్లు స్నానపు గదులు తాగునీటి సౌకర్యం విద్యుత్ సరఫరా అందుతున్నాయో లేదో పరిశీలించాలని కనీస సౌకర్యాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు సందర్శన ఫలితాలు విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపేలా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చిన్నయ్య దేవ సహాయం డి ఆర్ ఓ పాండు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## తొలి ఏకాదశి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో

# సామూహిక గోరింటాకు పండుగ





**జోగులాంబ గద్వాల జులై 27 (స్కై న్యూస్):** ఆషాడ మాసం వచ్చిందంటే చాలు తెలుగు వారి ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంటుంది అందునా తొలి ఏకాదశి పర్వదినాన గోరింటాకు పెట్టుకోవడం మన సనాతన సంప్రదాయంలో అత్యంత విశిష్టమైనది. ఈ పవిత్రమైన సందర్భాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి సత్యనారాయణ స్వామి ఆలయంలో విశేష శోభ సంతరించుకుంది.విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక గోరింటాకు పండుగ అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడింది. భక్తిప్రపత్తుల నడుమ వర్ధిల్లిన ఆషాడ శోభ రాఘవేంద్ర కాలనీకి చెందిన మహిళలతో పాటు గద్వాల పట్టణ నలుమూలల నుండి భక్తజనం,మహిళలు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా శ్రీ లక్ష్మి సత్యనారాయణ స్వామి దివ్య నామస్మరణలతో, మహిళల మంగళకరమైన కలకలంతో మారుమోగింది. ఒకరికొకరు ప్రేమానురాగాలతో గోరింటాకు పెట్టుకుంటూ, ఆషాడ మాసపు ఆధ్యాత్మిక మహత్తును చాటిచెప్పారు. మాతృ-శక్తి ప్రతినిధులు బాల సంస్కార అధ్యక్షురాలు గోవర్ధని, విశ్వహిందూ పరిషత్ రాఘవేంద్ర కాలనీ అధ్యక్షురాలు పులిపాటి సుజాత, మమత, సువర్ణ, సుజాత, సాక జ్యోతి, మేడం సుజాత, సహస్ర ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించి పండుగను దిగ్విజయం చేశారు.

**సౌభాగ్య సూచకం**

గోరింటాకు లక్ష్మీదేవి స్వరూపం. ఏ ఇంట్లో అయితే మహిళల చేతులు ఎర్రటి గోరింటాకుతో కళకళలాడుతుంటాయో, ఆ ఇంట్లో లక్ష్మీదేవి తాండవిస్తుందని, దీర్ఘ సుమంగళి ప్రాప్తురుతుందని మన విశ్వాసం.

**ఐక్యత ఆనందం**

సామూహికంగా గోరింటాకు పెట్టుకోవడం వల్ల మహిళల మధ్య ఆప్యాయతలు, ఐక్యత పెరుగుతాయి. ఇంట్లో నిత్యం ఉండే పని ఒత్తిడిని మర్చిపోయి, నలుగురితో కలిసి ఆనందంగా గడపడానికి ఇది ఒక దివ్యమైన వేదిక.

**మన వీధిలోనూ ఈ సంప్రదాయ వెలుగులు నింపుదాం...**

రాఘవేంద్ర కాలనీలో మాతృశక్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సామూహిక గోరింటాకు పండుగ ప్రతి కాలనీకి, ప్రతి వీధికి ఒక ఆదర్శం

సనాతన ధర్మాన్ని, మన పూర్వీకులు అందించిన పవిత్ర సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాతృమూర్తులుగా మనందరిపై ఉందని పట్టణ నలుమూలల నుంచి వచ్చి గోరింటాకు పండుగను విజయవంతం చేశారు.

# కొత్తగూడెం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**సుజాతనగర్ మండల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి**

**ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పిస్తున్నాం**

**పార్టీలకతీతంగా పెదవర్గాలకు సంక్షేమ ఫలాలు**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**రూ.1.95కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**సుజాతనగర్ జూలై 27( స్కై న్యూస్) :** కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్ మండల పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లో రూ. 1.95 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుజాతనగర్ కార్పొరేషన్ ప్రాంతంగా మారిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రతీ గ్రామంలో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సుజాతనగర్ నుండి శివాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు అందుబాటులోకి తెచ్చామన్నారు. సుజాతనగర్‌లో మున్సిపల్ సబ్ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతో పాటు, సింగభూపాలెం చెరువుకట్ట అభివృద్ధి కోసం రూ. 5.5 కోట్లు మంజూరు కానున్నట్లు



వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ (న్యాక్) కేంద్రం మంజూరైందని,అదేవిధంగానియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన నిధుల కోసం నిరంతరం



కృషి చేస్తున్నామని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ భారతి, ఏఓ నర్మద, విద్యుత్ శాఖ ఏఈ కిషన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు మండల నాయకులు వీర్ల మల్లేష్, దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పావని కి సన్మానం

**సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తానన్న ఎంపీడీవో**



**ఉట్కూర్ జులై 27 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల అభివృద్ధి అధికారి ఎంపిడిఓ ఇటీవల్ల బాధ్యతలు స్వీకరించిన పావనిని ఓఎంఐఎఫ్ సంస్థ సభ్యులు సోమవారం పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పావని మాట్లాడుతూ. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పారదర్శకంగా పేద ప్రజలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్. హాజమ్మ. మండల కో ఆర్డినేటర్ నర్సింలు. సామాజిక కార్యకర్త కె. నారాయణ. మాజీ ఉప సర్పంచ్ కొండన్ గోపాల్. ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆపరేషన్ తో పది కేజీల కనితి తొలగింపు

**డాక్టర్ మాణిక్యాల చేన్నయ్యను అభినందించిన కుటుంబ సభ్యులు**



**నాగర్ కర్నూల్ జులై 27 (స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని అనిత మల్టీ స్పెషాలిటీ కేర్ ఆస్పత్రి లో సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య మహిళా గర్భసంచిలో నుండి 10 కేజీల కణితి ని తొలగించి ప్రాణాలను కాపాడిన సంఘటన చోటు చేసుకుంది. నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన చెన్నమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురవుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత హైదరాబాదుకు రెఫర్ చేయడంతో ఆర్థిక పరిస్థితిని తట్టుకోలేక కణితి బరువు పెరగడంతో తమ ఆసుపత్రికి వైద్య సేవల కోసం రావడం జరిగింది అని డాక్టర్ చెన్నయ్య తెలిపారు . వైద్య పరీక్షల అనంతరం కనితిని గుర్తించి గైనకాలజిస్ట్ డాక్టర్ మాణిక్యాల మనిషా ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రభు మరియు డాక్టర్ శ్రీకాంత్ తో పాటు అసిస్టెంట్లు రాము శేఖర్ రేణుక తో కలిసి నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా కనితిని తొలగించినట్లు తెలిపారు. విజయవంతంగా ఆపరేషన్ చేయడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు అవసరమైన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డాక్టర్ రోహిత్ అందించడం పట్ల కుటుంబ సభ్యులు ఆస్పత్రి యాజమాన్యం అభినందించారు

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం....

**నాగర్ కర్నూల్ జులై 27 (స్కై న్యూస్)** విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు మద్దెల బండ సాయిబాబు డిమాండ్ చేశారు సోమవారం కొల్లాపూర్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో అనేక పాఠశాలలను సందర్శించి అనుమతు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని గత రెండు సంవత్సరాలుగా ఫిర్యాదులు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం వహిస్తూ వాటిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు . జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా పలు పాఠశాలలు కొనసాగిస్తూ యాజమాన్యం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఎందుకు జిల్లా ఉన్నతాధికారి కన్నెత్తి చూడడం లేదని ప్రశ్నించారు. పలు ప్రైవేటు పాఠశాలలు విద్యాను వ్యాపారాలుగా మార్చి పాఠ్యపుస్తకాలను మరియు దుస్తులను





విక్రయిస్తున్న చర్యలు తీసుకోకుండా విక్రయించవచ్చని చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలు కూడా ప్రభుత్వ నిబంధనల పేరకు నడపడం లేదని గుర్తు చేశారు. తిమ్మాజీపేట కస్తూరిబా గాంధీ విద్యాలయ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ ప్రత్యేక అధికారి సుజాతను వెనకేసుకుని




వస్తున్నారని ఆరోపించారు. బిజినపల్లి మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో పాఠశాలలో విద్యార్థులకు కనీస మూత్రశాలలు తాగునీటి వసతి కూడా లేదని అన్నారు సమాచార హక్కు చట్టాన్ని కూడా పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు వరుణ్ జగదీష్ బాలు తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని బలవన్మరణం


**స్పందించిన చంద్రబాబు దర్యాప్తు కు ఆదేశించారు**



**రంపచోడవరం జులై 27 ;**పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని ఇర్లపల్లిలో ముర్రం శివాని అనే పదో తరగతి విద్యార్థి ఆదివారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలు రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. తండ్రి మురళీకృష్ణ, తల్లి సౌభాగ్యవతి కోరుకొండలో హోటల్‌లో పని చేస్తున్నారు. ఇర్లపల్లిలోని అమ్మమ్మ ఇంటి వద్ద బాలిక ఉంటుంది. ఇటీవల రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో శివాని మాట్లాడింది. ఆమెను సీఎం కూడా అభినందించారు. అయితే చనిపోయే ముందు శివాని సూసైడ్ లెటర్ రాసింది. ఇంత బాధ తాను ఒక్కదాన్నే మోయలేకపోతున్నానని పేర్కొంది. కుటుంబమంతా కలిసి ఉండాలని తెలిపింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్?మార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్, జేసీ ప్రశాంత్‌కుమార్, ఆర్డీవో స్వాతి విద్యార్థిని మృతికి కారణాలపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే శిరీషాదేవి అక్కడికి చేరుకొని శివాని మృతదేహానికి నివాళులర్పించి బాలిక కుటుంబసభ్యులను పరామర్శించారు. కాగా శివుని మృతి పై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్పందించారు. శివాని మృతిపై స్పందించిన చంద్రబాబు దర్యాప్తు కు ఆదేశించారు.

## చిన్నచింతకుంట రైతు వేదికలో విత్తన మేళా

**చిన్న చింతకుంట జులై 27 (స్కై న్యూస్);** ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు, చిన్నచింతకుంట రైతు వేదికలో సోమవారం నుండి బుధవారం వరకు విత్తన మేళానిర్వహించబడుతుంది. మండలంలోని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన కందులు, మినుములు, ఆముదం, కూరగాయలు, మిరప తదితర నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ఎల్-నినో పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన కేంద్రాల్లో మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందుబాటులో ఉన్న విత్తనాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని అన్నారు.





# సమస్యల పరిష్కారానికి సిపిఐ పాదయాత్రలు...

**నాగర్ కర్నూల్ జులై 27( స్కై న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నియంతృత్వ పోకడను నిరసిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి 6 నుండి 14 వరకు సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న పేద ప్రజల సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ యువతను మతం పేరిట కులం పేరిట రెచ్చగొడుతూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ యువకులను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో విద్యార్థి యువకులను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు జన్ జి ఉద్యమం సాధించిన




విజయం ఆదర్శంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు రాముని పేరుతో అధికారంలోకి వచ్చి అయోధ్య రామాలయం విరాళాలను స్వాహా చేసిన చరిత్ర బిజెపికి ఉందని అన్నారు సమావేశంలో ఎస్ఎంటి ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు హామీలను అమలు చేసి మొత్తం మహానీయులను అమలు చేర్చమని పేర్కొనడం దౌర్భాగ్యకరమని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు స్థానం దక్కడం లేదని ఆ పార్టీ నేతలను లబ్ధిదారులుగా చేర్చడం సిగ్గుచేటని విమర్శించారు జాతీయ కౌన్సిల్ పిలుపులో భాగంగా పాదయాత్రలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ ఇందిరమ్మ జిల్లా కౌన్సిల్ సభ్యులు బిజ్జ శ్రీనివాసులు కుతుబుద్దిన్ ఖాజా మైనోద్దీన్ తుమ్మల శివుడు బండి లక్ష్మీపతి కిరణ్ కుమార్ మల్లయ్య మధు గౌడ్ శివ శంకర్ వెంకటమ్మ లక్ష్మీనారాయణ పరిశరాములు తదితరులు పాల్గొన్నారు

# భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు....

**విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలతో కూడిన నేమ్ స్టిక్కర్ల పంపిణీ....**

**జోగులాంబ గద్వాల,జూలై27(స్కై న్యూస్ ):**దేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్' భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోమిన్ మహిల, గద్వాల లో ఆయన చిత్రపటానికి ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, ముహమ్మద్ రహమతుల్లా మరియు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అతికూర్ రెహమాన్ మాట్లాడుతూ... డాక్టర్ కలాం గారి జీవితం ప్రతి విద్యార్థికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన బాటలో నడిచి క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అరవింద్, స్వాతి మాట్లాడుతూ..... కలాం గారు కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకోవడానికి అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు.




**స్వాతంత్ర్య సమరయోధుల నేమ్ స్టిక్కర్ల పంపిణీ. :** ముహమ్మద్ రహమతుల్లా మాట్లాడుతూ కలాం గారి వర్ధంతిని పురస్కరించుకుని, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరుకు చెందిన రచయిత సయ్యద్ నాసిర్ అహ్మద్ స్వాతంత్ర సమరయోధుల నేమ్ స్టిక్కర్లను రెండు తెలుగు రాష్ట్రాలలో లక్షకు పైగా నేమ్ స్టిక్కర్లను విద్యార్థులకు పంపిణీ చేయుట లో భాగంగా గద్వాల విద్యార్థులకు ఇవ్వాలని చెప్పారు. దేశభక్తిని పెంపొందించేందుకు ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులైన సిరాజు ద్దౌలా,టిప్పు సుల్తాన్, బహదూర్ షా జఫర్, హైదర్ అలీ వంటి మరెందరో మహనీయుల చిత్రాలు మరియు వారి చరిత్రతో కూడిన నేమ్ స్టిక్కర్లను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. స్టిక్కర్లు విద్యార్థులకు నిత్యం దేశభక్తిని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పథకం ప్రకారం హత్య నిందితుల అరెస్ట్

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జూలై 27 (స్కై న్యూస్)** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదవరావుపల్లి గ్రామానికి చెందిన గొాయికల శాంతమ్మ (45) అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 15.07.2026న మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో జోగు రాజు (ఏ–1), బడుగుల భాస్కర్ (ఏ–2) ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో 12.07.2026న శాంతమ్మను ఫోన్ ద్వారా మద్దూర్‌కు రప్పించి, మోటార్ సైకిల్‌పై జాజాపూర్ చెరువు సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి, మద్యం సేవించిన అనంతరం ఆమెతో శారీరకంగా కలిసి, చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. హత్య అనంతరం మృతురాలి వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్, పర్సు, ఆధార్ కార్డును తీసుకుని, ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతో వాటిని బోరు కేసింగ్‌లో పడవేశారు. అనంతరం బంగారు నగలను నారాయణపేటలో విక్రయించి వచ్చిన నగదును ఇద్దరూ పంచుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక తులం బంగారు ఆభరణాలు (కమ్మలు, మ్యాట్నీలు, పుస్తెల గుండ్లు), 50 తులాల వెండి ఆభరణాలు (కడియాలు, పట్టీలు), రూ.50,000 నగదు, నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దొంగిలించిన బంగారు నగలను కొనుగోలు చేసిన లిజాజాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ (ఏ–3)లను కూడా అరెస్ట్ చేసి, ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఛేదించిన కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్ఐ బి. శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, బి. రాజు, పోలీసు కానిస్టేబుళ్లు పుల్యా నాయక్, నాగమల్లయ్య, పరందాములు, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.






# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**నారాయణపేట జూలై 27 (స్కై న్యూస్)** ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు

# భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

**పోలీసుల భద్రత కూడా ముఖ్యమే**

**దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు**

**న్యూ ఢిల్లీ జులై 27 ;** శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగం చేయడాన్ని సమర్థించలేమని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వెల్లడించింది. నీట్–యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల వ్యవస్థలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ‘శాంతియుత నిరసన హక్కు రాజ్యాంగంలో పొందుపరచబడింది. అది సంపూర్ణంగా హామీ ఇవ్వబడిన హక్కు. దాన్ని ఎవరూ నిరాకరించలేరు. కేవలం ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసుల అతిగా బలప్రయోగాన్ని సమర్థించలేం. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకుంటే అందుకు ఒక నిర్దిష్ట ప్రోటోకాల్ ఉండాలి. అలాంటి నిరసనలకు తగిన స్థలాన్ని కూడా కల్పించాలి. అందులో ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే సంఘవిద్రోహ శక్తులు చొరబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వర్తించే అంశం. ఒకే విధమైన ప్రోటోకాల్ అవసరం ఉంది. ఎవరి బాధ్యతలు ఏమిటి? ఎలాంటి తప్పనిసరి మార్గదర్శకాలు ఉండాలి? అనే విషయాలను పరిశీలిస్తాం. ఈ ప్రక్రియలో స్వీయ క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమైనది” అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

**పోలీసుల భద్రత కూడా ముఖ్యమే**

విచారణ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, కాలిన్ గోన్సాల్వెస్, వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. మరోవైపు విచారణ సందర్భంగా నిరసనల్లో కొందరు పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని ఒక న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.



దీనిపై స్పందించిన న్యాయమూర్తి జోయ్‌మాల్య బాగ్చి, “వారు ఎవరైనా సరే, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదే. పోలీసు సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమైనది. వారికి తగిన భద్రత ఎందుకు కల్పించలేదో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరే అంశాన్ని కూడా పరిశీలిస్తాం” అని అన్నారు. పోలీసుల కుటుంబ సభ్యులు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ఇతర పిటిషన్లతో కలిసి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

# 1969 నాటి ఉద్యమకారుల సన్నాహక సమావేశం...

**ఉద్యమ నాయకుడు కే మోహన్ రావు**

**జోగులాంబ గద్వాల జులై 25 (స్కై న్యూస్) :** గద్వాల పట్టణంలోనీ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యాలయశీ నందు ఉద్యమ నాయకుడు కే మోహన్ రావు అధ్యక్షతన 1969 నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సమావేశం జరిగింది. 1969 ఉద్యమకారులంతా కలిసి సమావేశమై ఒక విస్తృత స్థాయి సమావేశం జిల్లాలో ఏర్పాటు చేయాలని తలంపుతో ఈ సమావేశంలో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఉద్యమ నేత కే మోహన్ రావు అధ్యక్షులుగా, కమిటీ సభ్యులుగా అబ్దుల్ మోమీన్ ఏ ప్రభాకర్ సి నాగన్ గౌడ్, మాణిక్య రెడ్డి ఎస్పీ అచ్చన్న గౌడ్ మరియు అమరవీరుల కుటుంబ సభ్యుడు గొట్టం. రవినీ ప్రతిపాదించిన సందర్భంలో సభ్యులందరి అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఆమోదించి తదుపరి కార్యాచరణ చేపట్టవలసినదిగా కోరడమైనది. ఈ సందర్భంగా ఉద్యమ నాయకుడు మోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ త్వరలో ఒక ఒక విస్తృత స్థాయి సమావేశం గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని అంతకుముందు 1969లో చదువుకున్న విద్యార్థులు అందులో ముఖ్యంగా అలంపూర్ ఆత్మకూర్ కొల్లాపూర్ వనపర్తి తదితర ప్రాంతాల నుండి 1969లో ఒక సంవత్సరం పాటు తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడిన వారు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పెన్షన్లకు అర్హులని ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆయన తెలిపారు. అతి త్వరలో అలంపూర్ ఆత్మకూర్ వనపర్తి కొల్లాపూర్ ప్రాంతంలో సమావేశాలు ఏర్పరచి గద్వాలలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాడు కృష్ణయ్య బాలరాజు సాంబశివరావు వెంకట్రామిరెడ్డి బాలకృష్ణ శివనంపల్లి సర్వారెడ్డి, చాగాపురం నాగన్ గౌడ్, మెహబూబా అలీ ఎల్కూర్ వీరయ్య లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లు

**విపక్షాల నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంట్**



**న్యూ ఢిల్లీ జులై 27 :** ప్రశ్నపత్రాల లీకేజీలు, పబ్లిక్ పరీక్షల్లో అక్రమాలను కట్టడి చేయడానికి ఉద్దేశించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు–2026ను కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే జులై 20న విద్యార్థులపై జరిగిన పోలీసుల బలప్రయోగాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అటు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొడంతో ఉభయసభలకు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. పార్లమెంట్?లో ‘సంసద్ ఛలో’ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. పక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారంటూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. విపక్షాల నిరసనల మధ్య మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు రాజ్యసభ వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన తర్వాత విద్యార్థులపై లాఠీఛార్జితో పాటు పలు అంశాలపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. ఈ క్రమంలో రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది.

# సుగప్ప ముదిరాజ్ కి తెలంగాణ రక్షణ సేన నేతల ఘన నివాళి

**నారాయణపేట జూలై 27 (స్కై న్యూస్:).** పేదరికాన్ని జయించి కష్టాన్ని పెట్టుబడిగా, నిజాయితీని మూలధనంగా చేసుకుని హైదరాబాద్‌లో ప్రముఖ బిల్డర్‌గా ఎదిగి, ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి జీవితాంతం సేవలందించిన రాష్ట్రస్థాయి నాయకులు సుగప్ప ముదిరాజ్ గారి మరణం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణ మండలం కున్ని గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన సుగప్ప ముదిరాజ్ సెంటరింగ్ కూలీగా జీవితాన్ని ప్రారంభించి, తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో హైదరాబాద్‌లో ప్రముఖ బిల్డర్‌గా ఎదిగారని కొనియాడారు. ఆస్తులు సంపాదించడం కంటే మనుషులను సంపాదించడమే గొప్పదని నమ్మి, తన పుట్టిన ఊరిని, సమాజాన్ని ఎప్పటికీ మరువకుండా సేవలందించిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట సేవలందించి, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విశ్వాసాన్ని పొందారని గుర్తుచేశారు. మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించకపోయినా, ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సుగప్ప ముదిరాజ్ గారి మరణం కున్ని గ్రామానికే కాకుండా ముదిరాజ్ సమాజానికి, ఆయనను అభిమానించిన ప్రతి ఒక్కరికీ తీరని లోటని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నివాళి కార్యక్రమంలో పల్లె బండ నర్సింలు, ఉల్లిగుండం మహేష్, నర్సాపురం పకీరప్ప, మైపాల్, నరహరి కందన్, పల్లి గ్రామ అధ్యక్షుడు కాశప్ప సునీల్ తదితరులు పాల్గొని సుగప్ప ముదిరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# రాజగోపురం పనులను పరిశీలించిన మంత్రి శ్రీహరి

**నాణ్యతతో పనులను పూర్తి చేసి బ్రహ్మోత్సవాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం**

**మక్తల్ జూలై 27( స్కై న్యూస్)** నారం పేట జిల్లా మక్తల్ పట్టణంలోని సిరి పడమటి అంజనేయ స్వామి ఆలయంలో 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సోమవారం పరిశీలించారు. ఆలయ ధర్మకర్త ప్రణీష చారి తో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి. సంబంధిత అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆలయ రాజగోపురం నిర్మాణం భక్తుల అంకాక్షలకు అనుగుణంగా నాణ్యత పరిమాణాలతో చేపట్టాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నిర్ణిత గడువులోగా పనులు పూర్తిచేసి బ్రహ్మోత్సవాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు వాకిటి హనుమంతు. అంజి తదితరులు పాల్గొన్నారు.



# అన్న ప్రసాద దాతలు బిలకంటి రాఘవేంద్ర మాధవి

**దేవరకద్ర జులై 27 (స్కై న్యూస్);** శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి శివానంద చారి సమక్షంలో అన్న ప్రసాద దాతలు బిలకంటి రాఘవేంద్ర బిలకంటి మాధవి దంపతులుఢ శ్రీయాన్,గాయత్రి, వైష్ణవి తో పాటు ఆలయ అర్చకులు నాగరాజ్ నాగభూషణ్ భక్తులు పాల్గొన్నారు.



# నకిలీ జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలి

**: రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)**

**జగిత్యాల జిల్లా,రాయికల్, జూలై 27:**–జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా విలేఖరులమని చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నకిలీ జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ) ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ సైపోద్దీన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ, ఇటీవల కొందరు వ్యక్తులు ఎలాంటి జర్నలిస్టు సంఘాల సభ్యత్వం లేకుండా, ప్రెస్ క్లబ్ (జేఏసీ)తో ఎలాంటి సంబంధం లేకపోయినా వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు అతికించుకుని విలేఖరులమని చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులు పలు గ్రామాల్లో వాహనాలు అడ్డగించడం, ప్రజలను బెదిరించడం, పబ్లిక్ న్యూసెన్స్‌కు పాల్పడడం, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోవడం, అధికారులను బెదిరించడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం వంటి చర్యల ద్వారా నిజమైన పాత్రికేయుల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇదే తరహాలో వ్యవహరిస్తున్న నకిలీ జర్నలిస్టులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నాగమల్ల శ్రీకర్, ఎం.డి. ముజాఫర్, మాజీ అధ్యక్షుడు వాసరి రవి, గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమనేని కిరణ్ రావు, వాసం లింబాద్రి, గంగాధర సురేష్, ఇమ్మడి విజయ్ కుమార్, ఎద్దండి జితేందర్, అనుపురం లింబాద్రి గౌడ్, గన్నవరం గంగాధర్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, చెలిమెల మల్లేశం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారంతో పాటు సౌకర్యాలు కల్పించాలి

**13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్**

**నాగర్ కర్నూల్ జులై 27 (స్కై న్యూస్)** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు విద్యాసక్తి నీ పెంపొందించాలని 13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్ కోరారు సోమవారం వార్డు పరిధిలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు అదేవిధంగా ఉపాధ్యాయులకు కుర్చీలను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్చి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలకొండ నిరంజన్ కొండూరు జయకృష్ణ వంకేశ్వరం శ్రీకాంత్ వంకేశ్వరం నిరంజన్ కొత్త వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు



వార్తాతరంగాలు



## సూగప్పకు నివాళులు అర్పించిన పేట ముదిరాజ్ నాయకులు

**నారాయణపేట జూలై 27: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారా యణ చౌరస్తాలో సీనియర్ నాయకుడు సూగప్ప ముది రాజ్ చిత్రపటానికి నారాయ ణపేట పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం సూరప్ప అకాల మరణం చెందడం తో నారాయణపేట జిల్లా ముదిరాజ్



సంఘానికి తీరనిలోటని మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్ ముదిరాజ్ సంఘం నాయ కులు సరాఫ్ నాగరా జ్ ,కాకర్ల భీమయ్య లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో సూరప్ప నారాయణ పేట జిల్లా ముదిరాజ్ నాయకులకు చేశారు. అంతేకాకుండా ఆయన చేసిన సేవలను మర్చిపో లేని వారు అన్నారు. అనంతరం ఆయన సొంత గ్రామంలోని అంత్రక్రియలకు నారాయణపేట నుండి నాలుగు వాహనాలలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంత్రక్రియలకు తరలి వెళ్లిన వారిలో కోనంగేరి హనుమంతు మిర్చి వెంకటయ్య మనోహర్ ప్రసాద్ గౌడ్ వకీల్ ప్రశాంత్ వకీల్ సంతోష్ కుమార్ లతోపాటు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## వెల్‌జర్లలో ఘనంగా విత్తన మేళా

**రైతులు నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్**

**రంగారెడ్డి జిల్లా, జూలై 27 (స్కై న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వెల్‌జర్ల గ్రామ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలను పరిశీలించిన ఆయన, రైతులు నాణ్యమైన విత్తనాలను



ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, నాణ్యమైన విత్తనాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ సురేష్ గౌడ్, షాద్‌నగర్ ఏడీఏ రమాదేవి, వెల్‌జర్ల సర్పంచ్ రాత్లావత్ బాబు నాయక్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లో వేచిన షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు శ్రీకారం

**50 అడుగుల పరిధిలో ఆక్రమణల తొలగింపు ప్రారంభం..**

**వ్యాపారుల సహకారం..**

**షాద్‌నగర్, జూలై 27 (స్కై న్యూస్):** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఆర్డీవో సరిత, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి,



తహసీల్దార్ నాగయ్య, సీఐ సీతారాం ఆధ్వర్యంలో అధికారులు పరిగి రోడ్డులోని పోచమ్మ ఆలయం నుంచి ఆక్రమణల తొలగింపు చేపట్టారు. తొలివిడతగా రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఉన్న ఆక్రమణలను జేసీబీల సహాయంతో తొలగిస్తున్నారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పలువురు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరిస్తుండగా, మరికొందరు కొంత సమయం ఇవ్వాలని అధికారులను కోరారు. చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు ప్రతిపాదనలు వచ్చినా కార్యరూపం దాల్చని ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు ప్రారంభం కావడం విశేషంగా మారింది

## అబ్దుల్ కలాం కు ఘన నివాళి

**నారాయణపేట జూలై 27: (స్కై న్యూస్)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సోమ వారం మాజీ రాష్ట్రపతి ఏ పి జే అబ్దుల్ కలాం కు ఘనంగా నివాళి అర్పించా రు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వం చేపట్టి ఎబివిపి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎబివిపి నాయకుడు



ఇంతియాజ్ మాట్లాడుతూ ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ ఈ దేశానికి ఎంతో గౌరవాన్ని తెచ్చిన వ్యక్తిలో ఈయన ఒకరు అని ఈయనను మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ఎంతగానో మనమందరం గౌరవిస్తాం అన్నారు.ఈరోజు అన్ని ఎన్నో మిస్సైల్స్ తయారు చేసే వారందరికీ స్ఫూర్తిదా యకంగా ఏ.పీ.జే అబ్దుల్ కలాం నిలుస్తున్నారన్నారు. విద్యార్థులందరూ కూడా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలకు ఎలా చేరుకోవాలి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ కళాశాల అధ్యక్షులు తరుణ్, రోహిత్, అభి, లక్ష్మీ కాంత్ రెడ్డి, చరణ్, సంతోష్,కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటును సురక్షితం చేసుకోవాలి

**బిజెపి బి ఎల్ ఓ లు సహకరించాలి**

**బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ**

**నారాయణపేట జూలై 27: (స్కైన్యూస్)** ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బిజెపి నిర్వహిస్తున్న సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ 24 గంటల పాటు మరికల్ మండలంలో



పర్యటించా రు.ఈ సందర్భంగా మాడ్వార్ గ్రామం లోని ఓ నిరుపేద బిజెపి కార్యకర్త ఇంట్లో ఆత్మీయంగా భోజ నం చేసి, అదే ఇంట్లో బస చేశారు. అనంతరం కార్యక ర్తలతో సమావేశమై సర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాము ఖ్యత, ప్రతి అర్హుడైన ఓట రు పేరును జాబితాలో నమోదు చేయించడం, తప్పులను సరిదిద్దడం, ప్రతి బూత్‌లో పార్టీ కార్య కర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన విధానం గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యద ర్శి తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు వేణుగోపాల్, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల నాయకులు రాజేష్ యాదవ్, వడ్డే శ్రీరామ్, మాధవరం ఉప సర్పంచ్ భీమన్న, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, సీమ శివకుమార్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల భవిష్యత్ దేశ హితం కోసమే

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య వ్యాఖ్యాలు**

**మక్తల్ జులై 27 ( స్కై న్యూస్ ):**కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని శ్రీ.ధర్మేంద్ర ప్రధాన్ తీసుకున్న నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుకు , దేశ హితానికి ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని దేశానికి ఇచ్చిందని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య అన్నారు. విద్యాశాఖ మంత్రి అయినప్పటికీ శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారికి నీట్ పేపర్ లీక్ లో ఎలాంటి సంబంధం లేదు.అయినప్పటికీ ఆయన విద్యార్థులకు బహిరంగంగా సారీ చెప్పారని గుర్తు చేశారు.త్వరలో జరుగనున్న ఉత్తరప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే... విపక్ష పార్టీలు విద్యారి ఉద్యమంలో తలదూర్చి దిగజారుడు రాజకీయాలు చేశాయని ఆయన విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తు, వారి కుటుంబాల నమ్మకం, దేశ ప్రయోజనాలు మంత్రి పదవి కంటే గొప్పవని ధర్మేంద్ర ప్రధాన్ తన వైఖరితో తెలియజేశారని బి. కొండయ్య పేర్కొన్నారు.నీట్ పరీక్షల అంశంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు వ్యక్తం చేసిన ఆందోళనలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతతో పరిగణించిందని బి. కొండయ్య తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరీక్షల వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు.నీట్ పరీక్షల పేరుతో జరిగిన నిరసనల్లో కొందరు దేశ వ్యతిరేక శక్తులు, హిందూ వ్యతిరేక శక్తులు తమ రాజకీయ ఎజెండాను అమలు చేయాలని ప్రయత్నించినప్పటికీ, అలాంటి ప్రయత్నాలు విజయవంతం కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించిందని బి. కొండయ్య పేర్కొన్నారు.బంగ్లాదేశ్, శ్రీలంక,నేపాల్ వంటి దేశాల్లో జరిగిన పరిణామాలను దేశ



ప్రజలు చూశారని, అలాంటి పరిస్థితులు భారతదేశంలో తలెత్తకుండా ప్రజాస్వామ్యాన్ని, దేశ భద్రతను కాపాడుతూ కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని బి. కొండయ్య అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో అనేక రాష్ట్రాల్లో అనేక పేపర్లు లీక్ అయినప్పటికీ, అనేక ఆరోపణలు వివాదాలు వచ్చినప్పటికీ దోషులను పట్టుకోలేదు ... చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల విశ్వాసాన్ని చూరగొనే విధంగా చర్యలు తీసుకోలేదని, అప్పటి విద్యాశాఖ మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయలేదని కొండయ్య విమర్శించారు. అయితే నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు.రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన వంటి ప్రతి రంగంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని బి. కొండయ్య తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి బీజేపీకి అధికారం ఇచ్చిన రాష్ట్రాల్లో అభివృద్ధి, పారదర్శక పరిపాలన కొనసాగుతోందని ఆయన అన్నారు.రాబోయే తెలంగాణ ఎన్నికల్లో కూడా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసం ఉంచి బీజేపీకి అవకాశం కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బి. కొండయ్య తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, పారదర్శక పరిపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని బి. కొండయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.

# పథకం ప్రకారం మహిళా హత్య...

**నిందితుల అరెస్ట్: ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జూలై 27: (స్కైన్యూస్)** నగల కోసం ఒక మహిళను పథకం ప్రకారం హత్య చేశారని నిందితుల ను సోమవారం అరెస్ట్ చేశా మని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.విలేకరుల సమా వేశంలో వివరాలు వెల్లడిం చారు.మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదవ రావుపల్లి గ్రామానికి చెంది న గొయికల శాంతమ్మ (45) అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల15న మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో ఎ 1 జోగు రాజు, ఎ 2 బడుగుల భాస్కర్, ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఈ నెల12న శాంతమ్మను ఫోన్ ద్వారా మద్దూర్‌కు రప్పించి, మోటార్ సైకిల్‌పై జాజాపూర్ చెరువు సమీ పంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి, మద్యం సేవించిన అనంతరం ఆమెతో శారీర కంగా కలిసి, చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందనీ తెలిపారు.హత్య అనంతరం మృతు రాలి వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్, పర్సు, ఆధార్ కార్డు ను తీసుకుని, ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతో వాటిని బోరు కేసింగ్‌లో పడవేశారు. అనంతరం బంగారు నగలను నారా యణపేటలో విక్రయించి వచ్చిన నగదును ఇద్దరూ పంచుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు.నిందితుల వద్ద నుంచి ఒక తులం బంగారు ఆభరణాలు (కమ్మలు, మ్యాట్నీలు, పుస్తెల గుండ్లు), 50 తులాల వెండి ఆభరణాలు (కడియాలు, పట్టీలు), రూ.50,000 నగదు, నేరానికి ఉపయో గించిన రెండు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దొంగిలించిన బంగారు నగలను కొను గోలు చేసిన జాజాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ ఎ 3ను కూడా అరెస్ట్ చేసి, ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు.ఈ కేసును డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఛేదించిన కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్‌ఐ బి. శ్రీనివాసులు, ఏఎస్‌ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, బి. రాజు, పోలీసు కానిస్టేబుళ్లు పుల్చా నాయక్, నాగమల్లయ్య, పరందాములు, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా



అభినందిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. నేరాలను అరికట్ట డంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమా నాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## తోటి కానిస్టేబుల్ కుటుంబానికి 1.49 లక్షల సాయం

**తోటి మిత్రుడికి తోడుగా: '2007 బ్యాచ్' పోలీసుల ఉదారత!**

**ఆపదలో ఆదుకున్న స్నేహం: దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల బాసట**

**కొత్తగూడెం జులై 27( స్కై న్యూస్)::**విధి నిర్వహణలోనే కాకుండా తోటి ఉద్యోగి కష్టంలోనూ తామున్నామంటూ 2007 విడత (బ్యాచ్) ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. టేకులపల్లి మండలం, కుంటల గ్రామానికి చెందిన తౌలం నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఏఆర్ కానిస్టేబుల్‌గా సేవలందిస్తూ, నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా కన్నుమూశారు.?ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన సహచరులు, 2007 విడతకు చెందిన తోటి కానిస్టేబుళ్లు వెంటనే స్పందించారు. నాగేశ్వరరావు కుటుంబానికి బాసటగా నిలవాలనే సంకల్పంతో తమ విడత సభ్యులందరి నుండి విరాళాలు సేకరించి, ?1,49,000/- (లక్షా నలభై తొమ్మిది వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ నాగేశ్వరరావు కర్తవ్య నిష్ఠ కలిగిన పోలీసు అధికారి మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తి. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన లోటును పూర్చలేము, కానీ వారి కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇవ్వడానికే ఈ చిన్న సహాయం చేశాం" అని భావోద్వేగంతో తెలిపారు.ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 2007 విడత మిత్రుల మానవతా దృక్పథాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు విశేషంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో 2007 విడత మిత్రులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్,



గోపాల్, శేఖర్ లతో పాటు సూర్యాపేట జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధు మోహన్ ఇతర తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ రికార్డులను రూపొందించి భూదాన్ భూములను పరిరక్షించాలి...

**నాగర్ కర్నూల్ జిల్లా 27 (స్కై న్యూస్)** రాష్ట్రంలో డిజిటల్ రికార్డులను రూపొందించి భూదాన భూములు అన్యాక్రాంతం అక్రమాలకు కురికాకుండా కాపాడాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్వోదయ మండల్ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూదాన్ భూములు 1.79 వేల ఎకరాల భూములలో కొన్నిఅన్యాక్రాంతం,అక్రమాలకు, కబ్జాలకు గురయ్యాయని వాటి విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల పేదవారికి చెందవలసిన భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గల భూదాన్ భూములను రక్షించుటకు అన్ని జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు తాహసిల్దార్లు కఠిన చర్యలు తీసుకొని అట్టి భూములను గుర్తించి ఆక్రమణకు గురి అయితే అందుకు కారణం అయినా వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆ భూములలో భూదాన్ భూమి అని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై గిరిప్రసాద్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నవీన్ హాదేకర్ , వెంకటస్వామి,జూపల్లి రాములు, ప్రవీణ,రాము యాదవ్,శివకుమార్ ఎం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలోసర్వోదయ మండల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై గిరిప్రసాద్ మాట్లాడుతూదేశంలోనే మొదటిసారిగా భూములు దానంగా ఇచ్చిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని ఆ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి భూదాన్ బోర్డు ఏర్పాటుకు అనుకూలంగా స్పందించాలని అన్నారు.రక్తపు బొట్టు చిందకుండా 14 సంవత్సరాలు పాదయాత్ర చేసి దాదాపు 47 లక్షల ఎకరాల భూములను దానంగా సేకరించిన చరిత్ర వినోబాబావేకే దక్కిందని అందుకే దీనిని రక్తరహిత విప్లవమని అన్నారు . గాంధీజీ ఏర్పాటు చేసిన సర్వోదయ మండల్ ద్వారా భూధాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆమోదంతో ముందుకు వెళ్లాలని అన్నారు.కానీ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అందువల్ల భూములు పేదలకు చెందకుండా అక్రమమునకు గురి అవుతున్నవి. జిల్లా కలెక్టర్లు,రెవెన్యూ అధికారులు భూదాన్ భూముల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు భూదాన్ భూముల వివరాలు జిల్లా రెవిన్యూ అధికారులకు తెలియదు అన్నట్లు నిర్లక్ష్య ధోరణితో అన్నారు.భూదాన్ భూముల వివరాలు ప్రతి మండల రెవెన్యూ అధికారి ఆధీనంలో ఉండాలని అన్నారు. భూముల పరిరక్షణ కోసం సర్వోదయ మండల్ జిల్లా కమిటీ బాధ్యతగా పనిచేసి నిజమైన పేదవారికి చెందే విధంగా చూడాలన్నారు. జిల్లా భూదాన్ బోర్డ్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గా హాదేకర్ నవీన్ ను ఎన్నుకున్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అవుట వెంకటస్వామి,జిల్లా ప్రతినిధి జూపల్లి రాములు, మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రవీణ,రాము యాదవ్,శివకుమార్,ఎం వెంకటస్వామి,కిషోర్ , రాఘవ, బాదం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఉద్యోగాలు ఊడుతాయంటే ఏఐ విజయం ఎవరికి కావాలి : సత్య నాదెళ్ల



కృత్రిమ మేథపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐవల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారని, మరోవైపు అదే టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలే పోతాయంటే ఏఐ విజయాన్ని ఎవరు కోరుకుంటారని ప్రశ్నించారు. ఏఐ రంగం గురించి మాట్లాడుతున్న తీరువల్లే ప్రజల విశ్వాసం దెబ్బతిన్నదని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రజల్లో బలపడిందని, అందుకే ఏఐపై అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. కాలేజీల్లో ఏఐ గురించి మాట్లాడితే వ్యతిరేక స్పందన రావడం కూడా ఈ పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ఏఐవల్ల సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలు కనిపించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల సూచించారు. ఉదాహరణకు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఉపాధి, పన్ను ఆదాయం, పాఠశాలలు, మౌలిక వసతుల వంటి రంగాలకు ఎలా మేలు జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాదెళ్ల అన్నారు. ఏఐ మనుషుల ఉద్యోగాలను లాక్కోవడానికి కాకుండా కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏయే కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయో గుర్తించడం, వాటికి తగిన వేతనాలు నిర్ణయించడంలో కూడా ఏఐ కీలకపాత్ర పోషించగలదని తెలిపారు.

## మెరిడియన్ స్పెషల్ ఎడిషన్.. కేవలం 85 మాత్రమే!



జీప్ ఇండియా.. మెరిడియన్ 85వ యానివెర్సరీ ఎడిషన్‌ను రూ.36.05 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో లాంచ్ చేసింది. దీనికి కంపెనీ కేవలం 85 యూనిట్లకు మాత్రమే పరిమితం చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్, టాప్ స్పెక్ ఓవర్‌ల్యాండ్ వేరియంట్ ఆధారంగా నిర్మితమైంది. ఇది చూడటానికి స్టాండర్డ్ మోడల్ మాదిరిగా అనిపించినప్పటికీ.. యానివర్సరీ ఎడిషన్‌లో కొన్ని కాస్మోటిక్ అప్డేట్స్ గమనించవచ్చు. ముందు డోర్లు, టెయిల్‌గేట్, వీల్ సెంటర్ క్యాప్స్‌పై 85వ వార్షికోత్సవ డీకాల్స్‌తో పాటు, గ్లాస్ బ్లాక్ 18-అంగుళాల అల్లాయ్ వీల్స్ పొందుతుంది. ఇది తెలుపు, మెటాలిక్ గ్రీన్, ఎరుపు, గ్రిజియో మాగ్నీషియో, నలుపు రంగులలో లభిస్తుంది. క్యాబిన్ మొత్తం నలుపు రంగు థీమ్‌తో ఉంటుంది. డాష్‌బోర్డ్ అంతటా మాయన్ గోల్డ్ ట్రిమ్, కాంట్రాస్ట్ డిటైలింగ్‌తో పాటు యాంబియంట్ లైటింగ్ కూడా ఉంటుంది. అయితే మెకానికల్‌గా ఎలాంటి మార్పులు చేయలేదు. కాబట్టి ఇది 168 ఎచ్‌పీ పవర్, 350 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 2.0-లీటర్ టర్బో-డీజిల్ ఇంజన్‌తో కొనసాగుతుంది. 9-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఉంటుంది.

# స్పేస్ఎక్స్ చరిత్రలో మరో మైలురాయి..

## హిందూ మహాసముద్రంలో సేఫ్ ల్యాండింగ్



అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రైవేట్ సంస్థ స్పేస్ఎక్స్ మరో చారిత్రక మైలురాయిని దాటింది. టెక్సాస్ లోని బోకా చిగా వద్దగల స్టార్‌బేస్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించిన "స్టార్‌షిప్ ఫ్లైట్-13 రోదసిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. భవిష్యత్తులో మానవులను చంద్రుడు, అంగారక గ్రహంపైకి తీసుకెళ్లేందుకు పూర్తిస్థాయి పునర్వినియోగ రాకెట్ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు స్పేస్ఎక్స్ చేపట్టిన ఈ ప్రయోగం అంతరిక్ష చరిత్రలో ఎంతో కీలకమైనదిగా నిలిచింది. శనివారం ఉదయం నింగిలోకి లేచిన ఈ అత్యంత శక్తిమంతమైన రాకెట్.. నిర్ణీత సమయానికి అంతరిక్షంలోకి చేరుకుంది. ప్రయోగం ప్రారంభమైన రెండు నిమిషాల తర్వాత ప్రధాన రాకెట్ నుంచి బూస్టర్ విభాగం వేరైంది. అయితే తిరోగమన దిశలో గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రంలో ల్యాండ్ కావాల్సిన 'బూస్టర్-20' రాకెట్ ఇంజిన్ స్టార్టింగ్ సమస్యలవల్ల నియంత్రణ కోల్పోయి సముద్రంలో ల్యాండ్ కాకుండా దెబ్బతింది. మరోవైపు ప్రధాన వ్యోమనౌక (స్టార్‌షిప్-40) అంతరిక్షంలో ప్రయాణిస్తూ దాదాపు 20 నెక్స్ట్ జనరేషన్ 'స్టార్‌లింక్ వెర్షన్-3' ఇంటర్నెట్ ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి విడుదల చేసింది. అనంతరం ప్లాన్ చేసినట్లే గంటన్నర ప్రయాణం తర్వాత భూ వాతావరణంలోకి పునఃప్రవేశించి.. హిందూ మహాసముద్రంలో అత్యంత సురక్షితంగా నీటిపై పడి (సోఫ్ట్ స్ప్లాష్ డౌన్) తేలియాడింది. స్టార్‌షిప్ వ్యోమనౌక సముద్రంలో క్షేమంగా ల్యాండ్ కావడం ఇదే తొలిసారి కావడంతో "ఇది ఎంతో సంతోషకరమైన దృశ్యం" అని స్పేస్ఎక్స్ బృందం కొనియాడింది. సంస్థ అధినేత ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తంచేశారు.

# నా భార్య హాఫ్ ఇండియన్.. నేను జాత్యహంకారిని కాదు : ఎలాన్ మస్క్



టెస్లా స్పేస్ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ తనపై వస్తున్న జాతి వివక్ష ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను జాత్యహంకారిని కాదని, తనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. 'ది ఎకానమిస్ట్ (ఽష్ట్రవ జుఽశీఅశీఎఱర)' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మిమ్మల్ని జాత్యహంకారి అంటున్నారు కదా అని ఇంటర్వ్యూలో హోస్ట్ ప్రశ్నించగా.. మస్క్ తన వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ సమాధానమిచ్చారు.

'నా జీవిత భాగస్వామి సగం భారతీయురాలు. ఆమెతో నాకు నలుగురు పిల్లలున్నారు. వారిలో ఒక కుమారుడికి ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త పేరు పెట్టాను. అలాంటప్పుడు నేను జాత్యహంకారిని ఎలా అవుతాను..?' అని మస్క్ ప్రశ్నించారు. మస్క్ భార్య శివోన్ జిలిస్ సగం భారతీయ మూలాలున్న కెనడియన్. వారి కుమారులలో ఒకరి పేరు మధ్యలో 'శేఖర్స ఉంటుంది. నోబెల్ గ్రహీత, భారత-అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ గౌరవార్థం ఈ పేరు పెట్టారు. శివోన్ జిలిస్.. మస్క్ స్థాపించిన న్యూరాలింక్ కంపెనీలో 2017 నుంచి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా తన కంపెనీలలో అన్ని జాతులకు చెందిన వారు ఉన్నత పదవుల్లో ఉన్నారని, అక్కడ ఎలాంటి జాత్యహంకారానికి తావులేదని చెప్పారు. విచిత్రం ఏమిటంటే జాతి వివక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్న మస్క్.. స్వయంగా ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్‌ను 'శ్వేతజాతి వ్యతిరేక జాత్యహంకారి' అని నిందించడం సంచలనం రేపుతోంది. ఇటీవల విడుదలైన నోలన్ తాజా చిత్రం 'ది ఒడిస్సీ' మూవీలో నటీనటుల ఎంపిక ఈ వివాదానికి కారణమైంది. ప్రఖ్యాత గ్రీకు ఇతిహాసం 'ది ఒడిస్సీ' లోని హెలెన్ ఆఫ్ ట్రాయ్ పాత్రకు నల్లజాతికి చెందిన ఆస్కార్ విజేత నటి లుపిటా యోంగోనే ఎంపిక చేయడాన్ని మస్క్ తీవ్రంగా తప్పుబట్టారు. హోమర్ తన రచనలో హెలెన్ పాత్రను 'లేత చర్మం', 'బంగారు జుట్టు' కలిగిన యువతిగా వర్ణించాడని, దానికి విరుద్ధంగా నల్లజాతి నటిని ఎంపిక చేసి నోలన్ తన సమగ్రతను కోల్పోయారని, హోమర్ సమాధిపై అగౌరవం చూపారని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఆరోపించారు.

# మెరిసిన ఇషాన్, అభిషేక్..

## అయ్యర్ సారథ్యంలో తొలి పొట్టి సిరీస్ కైవసం..!



వరసగా రెండు వైట్‌వాష్‌లను నుంచి తేరుకున్న భారత జట్టు అదిరే ఆటతో టీ20 సిరీస్ పట్టేసింది. జింబాబ్వేను చిత్తుగా ఓడించి మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. ఇషాన్ కిషన్(81), తిలక్ వర్మ(60 నాటౌట్) మెరుపులతో ప్రత్యర్థికి భారీ లక్ష్?న్ని నిర్దేశించిన అయ్యర్ సేన 90 పరుగుల తేడాతో గెలిచింది. 220 పరుగుల ఛేదనలో జింబాబ్వే బ్యాటర్లను ప్రిన్స్ యాదవ్(2-10), అభిషేక్ శర్మ(3-17)లు బెంబేలెత్తించారు. సమిష్టి వైఫల్యంతో ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయిన ఆఫ్రికా జట్టు మరో ఓటమి చవిచూసింది. పొట్టి క్రికెట్‌లో మళ్లీ ఫామ్ అందుకున్న భారత జట్టు టీ20 సిరీస్‌ను కొల్లగొట్టింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో గెలిచిన టీమిండియా రెండో టీ20లోనూ జింబాబ్వేను వణికించింది. రికార్డు స్థాయిలో 52వ సారి రెండొందలకు పైగా కొట్టిన భారత్.. ప్రత్యర్థిని పరిమితం చేసింది. టాపార్డర్ విఫలమైనా బ్యాటుతో రెచ్చిపోయిన ఇషాన్ కిషన్(81), తిలక్ వర్మ(60 నాటౌట్)లు భారీ స్కోరొందించగా.. అనంతరం ప్రిన్స్ యాదవ్(2-10), అభిషేక్ శర్మ(3-17)లు వికెట్ల వేటతో చెలరేగారు. బ్యాటుతో విఫలమైన అభిషేక్.. మూడు వికెట్లు తీయడంతో జింబాబ్వే 129కే ఆలౌటైంది. 90 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను ఒడిసిపట్టింది. టీమిండియా నిర్దేశించిన 220 పరుగుల భారీ ఛేదనను జింబాబ్వే దూకుడుగా మొదలెట్టింది. ఓపెనర్లు బెన్నెట్(32), బెన్ కరన్(1)లు దూకుడుగా ఆడినా.. అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్() తొలి దెబ్బ కొట్టాడు. దంచేస్తున్న బెన్నెట్‌ను ఔట్ చేసి బ్రేకివ్వగా.. ఆ తర్వాతి ఓవర్లోనే కరన్‌ను ప్రిన్స్ యాదవ్(2-10) పెవిలియన్ పంపాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో డియాన్ మైర్స్(12) బౌల్డవ్వగా 58 వద్ద ఆతిథ్య జట్టు మూడో వికెట్ పడింది. కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవాలనుకున్న కెప్టెన్ సికిందర్ రజా(0)ను ప్రిన్స్ డకౌట్‌గా వెనక్కి పంపి జింబాబ్వేను మరింత కష్టాల్లోకి నెట్టాడు. దూబే ఓవర్లో మద్వేరా(2) అయ్యర్ చేతికి చిక్కడంతో ప్రత్యర్థి ఓటమిని ఖాయమైంది. రియాన్ బర్ల్(20)ను తిలక్ ఔట్ చేయడంతో టీమిండియా విజయం మరింత తేలికైంది. బ్యాటుతో తేలిపోయిన అభిషేక్(3-17) బంతితో రాణించగా జింబాబ్వే 129 పరుగులకే కుప్పకూలింది.

**ఇషాన్, తిలక్ విధ్వంసం**



హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో టాస్ ఓడిన భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ(8) ఈసారి కూడా నిరాశపరిచాడు. తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు కొట్టిన అతడిని ముజరబని పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రెచ్చిపోయిన వైభవ్ సూర్యవంశీ(20) జింబాబ్వే బౌలర్లను భయపెట్టాడు. కానీ, అదే ఊపులో ఆడబోయి అతడు వికెట్ సమర్పించుకున్నాడు.


29కే రెండు వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(25), ఇషాన్ కిషన్(81)లు దూకుడుగా ఆడి స్కోర్‌బోర్డును ఉరికించారు. తిలక్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకోగా రింకూ సింగ్(12) విఫలమయ్యాడు. ఇషాన్, తిలక్ విధ్వంసంతో నిర్ణీత ఓవర్లలో టీమిండియా 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. జింబాబ్వే బౌలర్లలో ముజరబని, నగవరా, ఎవాన్స్, న్యూమన్, బెన్నెట్‌లు తలా ఒక వికెట్ తీశారు.

# స్పోర్ట్స్

## మళ్లీ తుస్సుమన్న అభిషేక్.. వైభవ్ ధాటిగా ఆడినా..!



టీమిండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ వైఫల్యాల పరంపర కొనసాగుతోంది. వరుసగా ఐదో మ్యాచ్‌లో అతడు నిరాశపరిచాడు. చివరిగా ఇంగ్లండ్‌తో తొలి టీ20లో అర్ధ సెంచరీ చేసిన అతడు.. ఆతర్వాత వరుసగా 43, 10, 16, 3, 1 పరుగుకు ఔటయ్యాడు. ఇవాళ (జులై 25) జింబాబ్వేతో జరుగుతున్న రెండో టీ20లో ఓ మోస్తరు స్టార్ట్?? లభించినప్పటికీ సద్వినియోగం చేసుకోలేక వికెట్ పారేసుకున్నాడు. 8 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 8 పరుగులు చేసి బ్లెస్సింగ్ ముజరబానీ బౌలింగ్‌లో ర్యాన్ బర్ల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. అభిషేక్ త్వరగా ఔట్ కావడంతో రెండో టీ20లో భారత్ ఆదిలోనే ఒత్తిడిలో పడినట్లైంది. అతడు ఔటైన వెంటనే మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా ఔటయ్యాడు. తొలి మ్యాచ్ ఫామ్‌ను కొనసాగించిన వైభవ్ భారీ ఇన్నింగ్స్ ఆడతాడని భావిస్తే.. 9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో 20 పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 29 పరుగులకే ఓపెనర్లిద్దరి వికెట్లు కోల్పోవడంతో కష్టాల్లో పడింది. ఇషాన్ కిషన్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ క్రీజ్‌లో ఉన్నారు. కాగా, ఈ మ్యాచ్ కోసం భారత్ రెండు మార్పులు చేసింది. అశోక్ కుమార్ స్థానంలో యశ్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. యశ్ ఠాకూర్‌కు ఇది తొలి టీ20 మ్యాచ్. కెప్టెన్ అయ్యాక వరుసగా ఏడు టాస్‌లు గెలిచిన శ్రేయస్ ఎట్టకేలకు ఎనిమిదో మ్యాచ్‌లో టాస్ ఓడాడు. 3 మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ తొలి మ్యాచ్ గెలిచి 1-0 ఆధిక్యంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే.




# జెట్ స్పీడ్.. నెల రోజుల్లోపే 'ది ప్యారడైస్' విలన్ సినిమా కంప్లీట్..!

కిల్ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు రాఘవ్ జుయల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న ది ప్యారడైస్‌లో విలన్‌గా కనిపించబోతున్నాడని తెలిసిందే. అయితే ఈ మూవీ కంటే ముందు రాఘవ్ జుయల్ హిందీ ప్రాజెక్ట్ 'భాయ్ తేరా స్టార్ హై' సినిమాలో హీరోగా కనిపించబోతున్నాడు. ఈ మూవీలో పాపులర్ డిజిటల్ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్ఎం ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ వివేక్ అగర్వాల్ ఆసక్తికర విషయం ఒకటి షేర్ చేసుకున్నారు. రాఘవ్ జుయల్ హీరోగా నటించిన భాయ్ తేరా స్టార్ హై సినిమాను కేవలం నెలలోపై షూట్ చేశారట. సినిమా మొదలవ్వగానే విస్తృతమైన వర్క్‌షాప్‌లను నిర్వహించామని.. ప్రతీ ఒక్క యాక్టర్ తమ లైన్స్‌ను ముందస్తుగానే నేర్చుకుని ప్రిపేర్ అవడం వల్లే సినిమా షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే అవకాశం దొరికిందని అన్నాడు. తాను ఓ పెద్ద సూపర్‌స్టార్ అవుతానని భ్రమల్లో బతికే ఒక యాక్టర్ చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కుతోంది 'భాయ్ తేరా స్టార్ హై'. కానీ అతడు మాత్రం ఓ బ్యాడ్ నటుడిగా ఉండిపోతాడు. సంజయ్ కపూర్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. వచ్చే వారం ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ది ప్యారడైస్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం.. అది కూడా నానితో ఫైట్ చేయబోతుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

# 'ఆదర్శ కుటుంబం'లో పోలీస్‌గా నారా రోహిత్..

**బర్త్‌డే సందర్భంగా పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ విడుదల**





టాలీవుడ్‌లో మోస్ట్ లవబుల్ హీరోగా గుర్తింపు పొందిన విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం'. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు (జూలై 25) నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో రోహిత్ ఎంతో స్టైలిష్, డైనమిక్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించిన తెలంగాణ పోలీస్ బోర్డు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌తో నారా రోహిత్ ఈ సినిమాలో పోలీస్ అధికారిగా నటిస్తున్న విషయం దాదాపు ఖరారైంది. ఆయన పాత్ర సాధారణ పోలీస్ పాత్ర కాకుండా, మాస్ అప్పీల్‌తో పాటు కథను కీలక మలుపు తిప్పే శక్తివంతమైన అధికారిగా ఉండబోతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత రోహిత్ మరోసారి యూనిఫామ్‌లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, వినోదం, యాక్షన్ అంశాలను సమపాళ్లలో మేళవిస్తూ త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. అత్యున్నత నిర్మాణ విలువలతో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌తో పాటు నారా రోహిత్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్ర కూడా ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కొత్త కాంబినేషన్?



ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా, మరోవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు రష్మిక మందన్నా. మరోవైపు ఇటు సినిమాలు అటు ఓటీటీ ప్రాజెక్ట్స్‌తో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకులు రాజ్ నిడిమోరు (రాజ్), కృష్ణ దాసరి (డీకే). వీరిద్దరూ తాజాగా రష్మిక కోసం ఓ పవర్‌ఫుల్ కథని సిద్ధం చేస్తున్నారట. కాగా ఇటీవలే రాజ్ నిడిమోరు అందించిన కథతో సమంత లీడ్ రోల్‌లో రూపొందిన 'మా ఇంటి బంగారం' సినిమా సూపర్ హిట్ కావడంతో పాటు రూ. 100 కోట్లు వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. అందం, అభినయంతో పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ అభిమానులను సం పాదించుకున్న రష్మికతో ఇప్పుడు ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారట రాజ్ అండ్ డీకే. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కథా చర్చలు ఆరంభంలో ఉన్నాయని సమాచారం. రష్మిక ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసిన తర్వాత ఆమెను కలిసి వినిపించనున్నారట రాజ్--డీకే. మరి... వార్తల్లో ఉన్నట్లు ఈ కొత్త కాంబినేషన్ కుదురుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

# 'రామాయణ'కు రికార్డు స్థాయి ప్రమోషన్స్? ప్రచారానికే రూ.375 కోట్ల ఖర్చు చేస్తున్నారా..!



భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం రామాయణ'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ. 4,000 కోట్ల వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయాలని, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అధికారిక ట్రైలర్ జూలై 24న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, అది అనూహ్యంగా వాయిదా పడింది. ఈ నిర్ణయం వెనుక హాలీవుడ్ దిగ్గజ సంస్థ సోనీ పిక్చర్స్ ప్రపంచవ్యాప్త పంపిణీ హక్కులను దక్కించుకోవడమే ప్రధాన కారణమని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని హాలీవుడ్ స్థాయిలో గ్రాండ్ మార్కెటింగ్ క్యాంపెయిన్ రూపొందిస్తున్న నేపథ్యంలో, కొత్త ప్రమోషనల్ ప్లాన్‌కు అనుగుణంగా ట్రైలర్ విడుదల తేదీని మార్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, విదేశీ మార్కెటింగ్ కోసం సోనీ పిక్చర్స్ దాదాపు రూ. 235 కోట్లు, భారతీయ నిర్మాతలు మరో రూ. 140 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా ప్రచారం, గ్లోబల్ మార్కెటింగ్ కోసం సుమారు రూ. 375 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమాచారం అధికారికంగా ధృవీకరించబడనప్పటికీ, ఒకవేళ ఇదే నిజమైతే భారతీయ సినిమా చరిత్రలో ప్రమోషన్స్ కోసం ఇంత భారీ మొత్తం కేటాయించిన తొలి చిత్రంగా 'రామాయణ' రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ. ఆర్. రెహమాన్ కలిసి సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అత్యాధునిక ఐమాక్స్ ఫార్మాట్, ప్రపంచ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, భారీ ప్రొడక్షన్ డిజైన్‌తో ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు..



# నాపై ఒత్తిడి ఉండటం మంచిదే!: జై కృష్ణ

"నేను ఫ్యాన్స్‌కి ఇంకా ఏమీ ఇవ్వలేదు. అయినప్పటికీ వాళ్లు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. నేనీ సినిమా చేస్తున్నానని తెలియక ముందు నుంచే ఘట్టమనేని అభిమానులు నన్ను స పోర్ట్ చేశారు. అందుకే నటుడిగా వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టాలి... నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. మంచి కథలు, మంచి పాత్రలు చేయాలనే ఆలోచన నాకు మొదట్నుంచే ఉంది. ఈ విషయంలో నాపై ఒత్తిడి ఉండటం మంచిదే. అది నన్ను మంచి కథల వైపు తీసుకువెళ్తుంది" అని జై కృష్ణ అన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరుడు రమేష్‌బాబు కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా పరిచయం అవుతున్న ఈ సినిమాకు అజయ్ భూపతి దర్శకత్వం వహిం చారు. అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో జై కృష్ణ చెప్పిన సంగతులు...

**నా 16 ఏళ్ల వయసులో యాక్టర్ కావాలని నిర్ణయించుకున్నాను.**

ఆ తర్వాత శిక్షణ తీసుకోవడం ప్రారంభించాను. రెండేళ్లు ముంబై, తర్వాత పాండిచ్చేరి, నెక్స్ట్ న్యూయార్క్ వెళ్లి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత ఇండియా వచ్చి కథలు వినడం ప్రారంభించాను. కొన్ని కథలు విన్న తర్వాత, నిర్మాత పి. కిరణ్‌గారి ద్వారా దర్శకుడు అజయ్ భూపతిగారిని కలిశాను. అజయ్‌గారు చెప్పి కథ నచ్చడంతో, 'శ్రీనివాస మంగాపురం' సినిమా చేశాను. మంచి క్యారెక్టరైజేషన్, మంచి ఎమోషన్‌తో కూడిన కథతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నాను. నేను అనుకున్న అంశాలు ఈ కథలో కుదిరాయి. ఈ చిత్రం కోసం అజయ్‌గారు 3 నెలలు వర్క్‌షాప్ చేయించారు. లుక్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్, డైలాగ్స్... ఇవన్నీ ముందుగానే ప్రిపేర్ అయ్యాం.

ఇందులో నేను శ్రీను అనే రోల్ చేశాను. శ్రీనుకి కాస్త అల్లరితనం ఉంటుంది. కానీ తనకేం కావాలో తనకి స్పష్టంగా తెలుసు. తను మంగను (రాషా తడానీ) ప్రేమిస్తాడు. ఆ తర్వాత కథ ఎలా సాగుతుంది? అన్నదే మిగిలిన సినిమా కథాంశం. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ సినిమా కాదు. ఈ చిత్రంలో బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. ట్విస్ట్‌లు కొత్తగా ఉంటాయి. అజయ్‌గారు క్లారిటీ ఉన్న దర్శకుడు. అశ్వినీదత్‌గారితో నాకు మంచి అనుబంధం ఉంది. వైజయంతి మూవీస్‌లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో లాంచ్ కావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ (మహేశ్‌బాబు) తొలి సినిమా కూడా ఈ బ్యానర్‌లోనే రూపొందింది. నాకు ఫ్యామిలీ స పోర్ట్ ఉంది. నా ప్రతి అడుగులో బంగారు తాతయ్య (కృష్ణ సోదరుడు--నిర్మాత ఆదిశేషగిరి రావు) ?ర ప్రోత్సాహం ఉంది. నేను సినిమాల్లోకి రావాలని, మంచి నటుడిగా ఎదగాలని మా తాతయ్య (కృష్ణ)గారు కోరుకున్నారు. మా నాన్నగారు ఉన్నప్పుడు సినిమాల గురించి చర్చించుకునేవాళ్లం. నేను యాక్టర్ కావాలనుకున్న తర్వాత బాబాయ్ సలహాలు, సూచనలు ఇచ్చారు. దర్శకుడు విజన్‌కు తగ్గట్లు యాక్ట్ చేయాలని చె??పారు. అలాగే 'శ్రీనివాస మంగాపురం' చూసి, హ్యాపీ ఫీలయ్యారు. ఈ సినిమా ఆయనకు నచ్చింది. యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంగ్స్ చాలా నచ్చాయని చె??పారు. స్క్రీన్‌పై డిఫరెంట్‌గా కనిపిస్తున్నావని, క్యారెక్టర్‌లోకి పూర్తిగా వెళ్లి పోయావని చెపారు. నా చిన్నతనంలో నేను సినిమా వాతావరణానికి దూరంగా ఉండి చదువుకునేవాడిని. మొదటిసారి 'నిజం' సినిమా షూటింగ్‌కు వెళ్లాను. ఇందులో చైల్డ్ క్యారెక్టర్ చేశాను. ఆ తర్వాత 'అర్జున్' షూటింగ్‌కు వెళ్లాను. ఈ చిత్రానికి మా నాన్నగారు నిర్మాత. 'గుంటూరు కారం' షూటింగ్‌కు వెళ్లాను. ఒక యాక్టర్‌గా నాకు విభిన్న జానర్స్‌లో సినిమాలు చేయాలని ఉంది. కానీ యాక్షన్ సినిమాలు చేయడం ఎక్కువ ఇష్టం. నేను యాక్టర్‌ని కావాలనుకున్నప్పుడే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాను.

# సుడా ఛైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

## తద్వారా సామాజిక న్యాయ సూత్రాన్ని పాటించాలి

**కరీంనగర్, జూలై 27:(స్త్రైన్యూస్ )** శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా) అధ్యక్ష పదవిని ఈసారి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పదవిని వెలమ సామాజిక వర్గానికి కేటాయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక సమీకరణల దృష్ట్యా ఈసారి సుడా ఛైర్మన్ పదవిని మాదిగలకు కట్టబెట్టాలని వారు డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం మాజీ కన్వీనర్ కనకం విద్యాసాగర్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోస్కి శంకర్ మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి, పార్లమెంట్ ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ ఈసారి అనాధిగా పార్టీ వెంటే ఉంటున్న మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో మాదిగ సామాజిక వర్గం గణనీయంగా ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో రాజకీయ అధికారం, నామినేటెడ్



పదవులు, పాలన అవకాశాలు దక్కకపోవడం శోచనీయమని వారున్నారు.ఉమ్మడి జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 60 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తూ, జనాభా దామాషా ప్రాతిపదికన వారికి రాజకీయ, పాలన పదవులు దక్కాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో మాదిగ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యత దక్కలేదని వారన్నారు. శాసనసభ ఎన్నికల ముందు పేర్కొన్న చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కరీంనగర్ శాసనసభ నియోజకవర్గంలోనూ 57 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గ ఓటర్లు ఉన్నందున, వారందరూ అనాదిగా కాంగ్రెస్ పార్టీ వెంటే నడుస్తున్నందున శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ కు కేటాయించాలని వారు కోరారు. తమది సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ అని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పదేపదే ప్రకటిస్తున్నందున ఆ సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. విలేకరుల సమావేశంలో భీమ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్, రావణ్, కొయ్యడ వినోద్, అనిల్, సురేష్, వాసాల మనోహర్, అనిల్, సతీష్, శంకరయ్య, కొమ్ము బాబు, మాతంగి విష్ణు, రాజు, కనకం కుమార్, గాలిపల్లి ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# పదవి విరమణ చేసిన అధికారిని సన్మానించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్, జులై 27(స్త్రైన్యూస్)**జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా, సోమవారం ఆయనకు చివరి ప్రజావాణి కావడంతో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా రవీందర్ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు సమన్వయకర్తగా సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. జిల్లా తరపున ప్రభుత్వానికి పంపాల్సిన సమాచారాన్ని సకాలంలో అందించడంలో, అలాగే జనగణన (సెన్సస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు.సుమారు 37 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న రవీందర్ అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, డి.ఆర్. ఓ నిర్మల భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ రాం రెడ్డి,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి, డి ఆర్.డి. ఓ నర్సింహులు,కలెక్టరేట్ ఏ.ఓ. సువర్ణ రాజ్,జిల్లా




అధికారులు తదితరులు ఉన్నారు5ఖ

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్, జులై 27(స్త్రైన్యూస్ )** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి, గడువులోగా 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న ఓటర్లు వాటిని పూర్తిగా నింపి వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బి. ఎల్. ఓ లకు) అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే సమర్పించాలని కోరారు. బి. ఎల్. ఓ లు ఎన్యూమరేషన్ ఫారాలు అందుకొని వివరాలను పరిశీలించి వెంటనే డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ణిత గడువు లోగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ పూర్తి చేసి 100 శాతం డిజిటైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్యూమరేషన్



ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు కావని, దీంతో వారు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. కాబట్టి ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సకాలంలో సమర్పించి, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా, వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.

# విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

దిల్లీలో జులై 20న శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యల గురించి కేంద్రంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. నిరసనకారులపై జరిగిన అమానుష దాడికి బాధ్యులెవరో వెల్లడించాలని అన్నారు. పెల్లెట్? గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగానికి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అమిత్?షాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసన ప్రతి పౌరుడి హక్కని, అలాంటి నిరసనకారుల భద్రతను కాపాడుతూ వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

విద్యార్థులు న్యాయమైన, జవాబుదారీతనం కలిగిన విద్యా వ్యవస్థను కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారని రాహుల్ గాంధీ తెలిపారు. అయితే వారి గొంతును వినాల్సిన బదులు భద్రతా బలగాలు విచక్షణారహితంగా బలప్రయోగానికి పాల్పడ్డాయని ఆరోపించారు. టియర్‌గ్యాస్‌తో పాటు ప్రాణాంతక ఆయుధాలు కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ ఘటనల్లో వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారని రాహుల్ గాంధీ అన్నారు. మహిళా విద్యార్థులపై కూడా పోలీసులు దాడులకు పాల్పడ్డారని, వారిని అవమానించే విధంగా ప్రవర్తించారంటూ ఆరోపించారు.

**'పెల్లెట్ గన్స్ వినియోగమే ఆందోళనకరమై విషయం'**

అత్యంత ఆందోళనకరమైన విషయం పెల్లెట్ గన్స్ వినియోగమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వెలువడిన కథనాల ప్రకారం పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని, ఒక జర్నలిస్టు కూడా గాయపడినట్లు తెలిపారు. పెల్లెట్ గన్స్ కారణంగా తీవ్రంగా



గాయపడిన 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచబ్‌ను తాను పరామర్శించినట్లు రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాడని, ఒక కన్ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అమిత్ షాకు రాహుల్ ప్రశ్నలు**

దిల్లీలో విధులు నిర్వహించే భద్రతా బలగాలు చివరికి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, ఈ ఘటనపై అమిత్ షాకు పలు ప్రశ్నలు సంధించారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ సహా ప్రాణాంతక బలప్రయోగానికి మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే ఆదేశాలు జారీ చేసింది ఎవరు? సాధారణ దుస్తుల్లో కనిపిస్తూ లాఠీలతో విద్యార్థులపై దాడి చేసిన వ్యక్తులు పోలీసులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలా? వారిని అక్కడ మోహరించేందుకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఈ ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**'ప్రజాస్వామ్యంలో నిరసనలు కీలకం'**

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నిరసనకారులపై ఇలాంటి హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని అన్నారు. దేశ భవిష్యత్తైన యువత సమాధానాలు, జవాబుదారీతనం కోరుతోందని, వారి గొంతును ఎవరూ అణిచివేయలేరని లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైన ఈ ఉద్యమానికి 'కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)' నాయకత్వం వహించింది. జూన్ 20న జంతర్‌మంతర్‌లో ప్రారంభమైన నిరసనలు, జూన్ 28న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించాయి. జులై 20న పార్లమెంట్ వైపు నిరసన ర్యాలీగా వెళ్తున్న ఆందోళనకారులపై పోలీసులు చేపట్టిన చర్యల తర్వాత ఈ ఉద్యమానికి మరింత మద్దతు లభించింది. అనంతరం ప్రభుత్వం సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను అంగీకరించింది.

## భారత రైల్వేలో కొత్త శకం..




భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది. దీనివల్ల పొగ గానీ, కర్బన ఉద్గారాలు గానీ వెలువడవు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైలు రవాణా వ్యవస్థల్లో ఇది అత్యంత పర్యావరణ హితమైనదిగా నిలుస్తోంది. ఈ రైలులో 2,400 కిలోవాట్ల మొత్తం శక్తిని అందించే రెండు హైడ్రోజన్ పవర్ కార్లు, లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీలు, హైడ్రోజన్ సిలిండర్లు ఉన్నాయి. ప్రస్తుతం జింద్ - సోనిపట్ మధ్య ఈ రైలును విజయవంతంగా నడిపారు. త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ దీని ప్రయోగాత్మక పరుగులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ రైలు సాంకేతికత పూర్తిగా స్వదేశీ అని, 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ టెక్నాలజీకి సంబంధించిన మేధో సంపత్తి హక్కులను (ఖా తీఅస్త్రష్ట్రం) భారత్ నిలుపుకుందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు మార్గం సుగమం అయిందని ఆయన వివరించారు.

## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి'



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల వీర జవాన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. దేశ భద్రత కోసం అసాధారణ ధైర్యసాహసాలు, అంకితభావంతో పోరాడిన సైనికుల పట్ల యావత్ దేశం కృతజ్ఞతాభావంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేస్తూ, కార్గిల్ యుద్ధ వీరుల పరాక్రమాన్ని స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ భూభాగాన్ని రక్షించేందుకు వారు కనబరిచిన శౌర్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. మన మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన ఆ వీర యోధులకు నివాళులు అర్పిస్తున్నాని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారి సాటిలేని ధైర్యసాహసాలు, అచంచలమైన సంకల్పం, దేశభక్తి భావి తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

**భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తి : మోదీ**

"కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత భద్రత కోసం అసాధారణ ధైర్యం, అంకితభావం ప్రదర్శించిన మన వీర సైనికులకు దేశం తన కృతజ్ఞతను తెలియజేస్తోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వారు కనబరిచిన పరాక్రమం ఎప్పటికీ జాతీయ గర్వానికి ప్రతీకగా నిలుస్తుంది. 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల దేశభక్తి, విధి నిర్వహణలో వారి నిబద్ధత భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది. దేశం కోసం చేసిన వారి త్యాగాన్ని భారత ప్రజలు ఎప్పటికీ మరువలేరు" అని ప్రధాని పేర్కొన్నారు.

మరోవైపు 1999 కార్గిల్ యుద్ధం తర్వాత కూడా చొరబాటుదారుల ఉద్దేశంలో ఎలాంటి మార్పు రాలేదని, ప్రాక్సీ యుద్ధం, చొరబాట్ల వంటి మార్గాల ద్వారా భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే అలాంటి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్గిల్ విజయ్ దివస్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం లద్దాఖ్‌లోని ద్రాస్ వద్ద సైనికుల కోసం ఏర్పాటు చేసిన 'శౌర్య భోజ్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ రక్షణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్?నాథ్ అన్నారు. సాయుధ దళాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైన్యానికి అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, అత్యుత్తమ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామని, ఈ దిశగా భారత సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యుత్తమ సైన్యంగా ఎదుగుతాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందని పేర్కొన్నారు.

**'దేశభక్తే సైనికుల అసలైన బలం'**

కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాలను రాజ్‌నాథ్ సింగ్ స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్, తీవ్ర చలిని లెక్కచేయకుండా భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న వీర జవాన్ల ధైర్యసాహసాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, గర్వంగా జీవిస్తున్నారని కొనియాడారు. ద్రాస్‌లో ఉండటం తనకు ఎంతో గర్వకారణమని, అక్కడ అనుభవిస్తున్న భావోద్వేగాలను మాటల్లో చెప్పలేనని అన్నారు. భారత సైనికుల్లో ఉన్న దేశభక్తి, అంతర్గత ధైర్యసాహసాలే వారి గొప్ప బలమని పేర్కొన్నారు. ఈ విలువలు ఉన్నంతకాలం ప్రపంచంలో ఏ శక్తీ భారత్‌పై చెడు దృష్టి పెట్టే సాహసం చేయలేదని, చేయదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఆపరేషన్ విజయ్‌తో చారిత్రక విజయం**

1999 మే నెలలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి చొరబాటుదారులు కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలను ఆక్రమించారు. శ్రీనగర్-లేహ్‌ను కలిపే జాతీయ రహదారి-1ఏను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ఈ చొరబాటు జరిగినట్లు అప్పట్లో వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో ప్రతిదాడి ప్రారంభించింది. అత్యంత క్లిష్టమైన పర్వత ప్రాంతాల్లో రెండు నెలలకు పైగా సాగిన సైనిక చర్యల్లో భారత జవాన్లు అడుగడుగునా పోరాడి, ఆక్రమిత ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137